
ఆంధ్రసచిత్రవారపత్రిక

11-11-77
75 పైసలు





ఈ రోజుల్లో తలనొప్పి అంటే మాటలా!

సాలోఫేన్‌ను వాడండి. అమోఘంగా నొప్పులను నివారించే విశిష్టమైన మాత్ర. వెల అతిచౌక


మంచి నొప్పుల నివారిణి సాలోఫేన్‌ను గమనించండి. దీనిలో రెండు మందులు అమోఘంగా నొప్పులను పోగొట్టేవి చేరివున్నాయి—ఆస్ప్రిన్, ఫెనాసిటిన్—అయినప్పటికీ వెల మాత్రము 7 పైసలే ఒక మాత్ర. సాలోఫేన్ అతిశీఘ్రంగా, తలనొప్పులకు జలుబులకు పండ్లనొప్పి, ఫ్లూ జ్వరాలకు కండలనొప్పులకు ఉపశమనం కల్గిస్తుంది.

సాలోఫేన్ నొప్పుల నివారిణి మాత్రలు—విఖ్యాతి గడించి ఇంటింటా ప్రసిద్ధిపొందిన అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారీ.

అమృతాంజన్ లిమిటెడ్‌వారి నమ్మకమైన తయారీ

సాలోఫేన్

SAA/AMS/2197 TEL


ఈ అక్షరాలే నెలనెలా విజేత....
... 200 పేజీలలో మాటలుగా, వాక్యాలుగా
ఎంత చక్కగా రూపొందుతాయో చూడండి.
అవి మిమ్మల్ని ఆలోచింపచేస్తాయి. ఏడిపిస్తాయి.
నవ్విస్తాయి. కొన్ని అక్షరాలు మీ మనసునిండా
ఆహ్లాదాన్ని నింపితే, మరికొన్ని మీ గుండెల్ని
బరువెక్కిస్తాయి. ఒకచోట మీరు ఆవేశభరితులైతే
మరోచోట కరుణాపూరితులవుతారు.
కొన్ని మాటలు మీ అంతరాంతరాలలో
జీవనరాగా లాలాపింపచేస్తే, మరి కొన్ని
మీ పవిత్ర భావాలకు ప్రతీకలుగా నిలుస్తాయి.
ప్రతి రచనలో కొత్తదనం. ప్రతి పదంలో
కొత్త నాదం. వివిధ రసాల కలయికతో
విజేత ప్రతి రచనా మీలో నవరసాలను
పలికిస్తుంది. నిజానికి తెలుగు కథల
మాసపత్రికగా విజేత సాటిలేనిది.
ప్రజాభిప్రాయ వేదిక
ప్రజాతంత్ర వారపత్రిక
అందిస్తున్న మరో కానుక
విజేత విశిష్ట మాసపత్రిక
డెమీ: 200 పేజీలు: వెల: 3 రూపాయలు

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938-1972]

శుక్రవారం : 11-11-'77
పింగళనామ సం. ఆశ్వయుజ బ. అమావాస్య


సంపుటము 71 సంచిక 8

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాలచందా రు. 20-80
విడిప్రతి వెల 75 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003



లావణ్య పిక్చర్స్
గంగ-యమున-సరస్వతి
DIRECTOR
మహేష్
కుటుంబ సమేతంగా చూడండి!
VIJAYA
విజయా పిక్చర్స్

ఉత్తరాలు

కథలు

21.10.77 నాటి పత్రికలో శ్రీ గుంటి పుండరీకాక్షయ్యగారి ఆమె ఎన్నిక కథ చదివిన తరువాత ఈ ఉత్తరాన్ని వ్రాయకుండా ఉండలేక పోతున్నాను. కథలో రచయిత అందించిన సందేశం ఆచరణయోగ్యమైనది, నమ్మదగ్గదీ కూడా కాదు. అయినా, ఎనటి అన్న విశాల దృక్పథంలో ఆలోచించే మనస్తత్వం— ఆనంద్ పాత్రది నేటి నాటి అన్న స్వార్థపూరిత ఆలోచన రాజశేఖరం పాత్రది రాజశేఖరాన్ని కవిత ఎన్నుకోవడం— ఆనంద్‌ను విడిచి పెట్టడం — స్వార్థమే మంచిదని (రచయిత అభిప్రాయం) వ్యక్తం చేస్తుంది. ఇటువంటి సందేశాన్ని నా అభిమాన పత్రిక ఇవ్వడం నన్ను అమితంగా బాధించింది.


జ్యోత్స్న, (రాయగడ, ఒరిస్సా)

ఇరాన్ లేఖ

16.9.77 పత్రికలో [illegible] కథ చదివాక ఈ ఉత్తరం వ్రాయాలనిపించింది. ఆ కథలో ఆడవాళ్ళ [illegible] రచయిత్రి [illegible] ఆడవాళ్ళ [illegible] అర్థం చేసుకుంటే [illegible] ఎంతో [illegible] ఉదాహరణకి [illegible] చేసుకుంటాము [illegible] [illegible] [illegible] సరికదా [illegible] [illegible] [illegible] చేస్తున్నాము

డా. ఎస్. [illegible], [illegible], [illegible]
(ఇరాన్)

(50వ పేజీ చూడండి)



జీవన పోరాటంలో — అసలు ఆరాటం

సీరియల్ పి.వి.ఆర్. శివకుమార్

(గత సంచిక తరువాయి)

పొర్నుడుదయం కాఫీలయ్యాక, హాల్లో పేపరు చదువుకుంటున్నారు శంకర్రావుగారు అప్పుడు అక్కడ చేరాడు భాను.

"మామయ్యా" నెమ్మదిగా పిల్చాడు.

"ఊఁ" అన్నారాయన పేపర్లోంచే.

"నన్ను క్షమించండి నేనసలు పేక ఎప్పుడూ ఆడను. నిన్న రాత్రి ఎలాగూ వీకెండ్‌గదా అని, ఫ్రెండ్స్ బలవంతం మీద కూర్చున్నాను. సిగరెట్ కూడా వాళ్ళ బలవంతంమీదే తీసుకున్నాను ఎప్పుడో ఒకసారి సరదాగా చేస్తే తప్పు లేదనుకున్నాను గానీ, మీ కింత కోపం వస్తుందనుకోలేదు."

'అబ్బ! ఎంత నంగనాచి! అతను సెంటర్లో నిలబడి సిగరెట్లు తగలేస్తూ ఫ్రెండ్స్‌తో హస్కు కొట్టడం తను యీ మధ్య రెండు మూడు సార్లు గమనించిందని తెలీదు పాపం!' మనసులోనే అనుకుంది అక్కడే వున్న రాధ.

"నీ అలవాట్లు, స్వయంగా చూడక పోయినా, నాకు తెలుసు. నువ్వు అనవసరంగా అబద్ధాలాడి, శ్రమ పడనక్కర్లేదు" సీరియస్‌గా అన్నారు శంకర్రావుగారు.

"మీరలా అంటే నేనేం చెప్పలేను. కానీ నా మాటమీద నమ్మకముంటే మాత్రం వినండి ఇంటిదగ్గరున్నన్నాళ్ళూ, ఏ పనీ లేక ఇష్టమొచ్చినట్లు తిరిగేవాణ్ణి. కానీ యిప్పుడు చదువుకోవాలన్న శ్రద్ధ వుంది" అన్నాడు.

"అలా అని నన్ను నమ్మి, మీ నాన్నకి ఏమీ రాయొద్దంటావ్ రేపు నువ్వు పూర్తిగా ఎందుకూ పనికిరాకుండా పోయాక, తీరిగ్గా వచ్చి, 'నీ దగ్గర విడిచినందుకు బాగా తీర్చి దిద్దావయ్యా' అంటే, నోరు మూసుకుని అనుభవించమంటావ్!"

"… … … …"

"చూడు భానూ! మీ నాన్నకి రాయను యింత త్వరగా నా ఓటమి ఒప్పుకోవడం నాకూ యిష్టం కాదు. నిన్నెలా సరిచెయ్యాలో నాకు తెలుసు. నా పద్ధతులు నాకున్నాయి."

"ఒక్కమాట మీ ప్రిన్సిపాల్‌తో చెప్తే చాలు — నీ ప్రవర్తన గురించి ఆయనే మీ వార్డెన్‌గూడా గనక కాలేజీలో నీ చదువే కాక, హాస్టల్లో నీ ప్రవర్తనా సరిచేయగల చేవ ఆయనకుంది.

సరే, ఆఖరి ఛాన్సు నీకిస్తున్నాను. ఇంకా యిలాగే వున్నట్టు నాకు తెలిస్తే, మీ ప్రిన్సిపాల్‌కి రిపోర్ట్ చేయక తప్పదు. ఆ తర్వాత తోటి వాళ్లందరిలో ఆయన నిన్ను 'స్పై' చేస్తూ, అవమానిస్తున్నారని పౌరుషపడ్డా, బాధపడ్డా లాభం వుండదు."

సీరియస్‌గా చెప్పేసి, పేపరక్కడ పడేసి బాత్‌రూమ్‌వైపు వెళ్లిపోయారాయన.

నిర్విణ్ణుడై, అలాగే కూర్చుండిపోయాడు భాను.

ఆ రోజల్లా అక్కడేవున్నా అంతకు ముందులా రాజుగానీ, రాధగానీ తనతో ఆడటంగానీ, ఎక్కువ మాట్లాడటంగానీ చెయ్యలేదు. వాళ్ళపై యీ సంఘటన ప్రభావం స్పష్టంగా తెలిసిపోయింది భానుకి. ఏదో ఒక పుస్తకం చదువుతూ, కూర్చున్నా ముళ్ళమీదున్నట్టే గడపాల్సి వచ్చింది.

రాజుని మధ్యాహ్నమే ఏదో పనిమీద టౌన్లోకి పంపారు శంకర్రావుగారు

రెండు గంటలవేళ, కౌసల్య నిద్రపోతుండగా, రాధ గదిదగ్గరకు వెళ్లాడు భాను

అతడిని చూస్తూనే మంచంమీంచి లేచి నిలబడింది రాధ.

"ఏమిటి?"

"ఏం తోచట్లేదు."

"అయితే?"

"ఏ కేరమ్స్ అన్నా ఆడుకుందాం — రారాదూ?"

"నాకిప్పుడు ఆడాలని లేదు." ఖండితంగా అంది రాధ. అంత ముక్కుసూటిగా అంటుందని వూహించని భాను, చాలా ఆశాభంగం పొందాడు.

నెమ్మదిగా కూడదీసుకుని, రాని నవ్వు తెచ్చుకుంటూ అన్నాడు —

"ఇంటికొచ్చిన అతిదిని నాకు కాలక్షేపం కలిగించే బాధ్యత నీకు లేదూ?"

"నీ ఆతిధ్యం మీద నాకేం బాధ్యత లేదు. నీకంత పట్టింపు వుంటే అమ్మని పిలుస్తాను."

"ఛ…ఛ… వద్దులే!" అనేసి, గది దాటి వచ్చేశాడు, ఆమె ముందునుంచి… ఆ గదిలోంచి… కదలాలనిపించక పోయినా!

"ఎంత నిర్లక్ష్యం తనంటే! కానీ, ఎంత ఆకర్షణ ఆ ముఖంలో!

రాధ… తనతో నవ్వుతూ, తియ్యగా మాట్లాడితే ఎంత బాగుణ్ణు!" అనుకున్నాడు.

మర్నాటే ఉదయం హాస్టలుకి వచ్చేశాక, ఒడ్డుమీది చేప నీళ్ళలో పడినట్టుగా ఫీలయ్యాడు.

8

అప్పట్నుంచీ కాస్త జాగ్రత్త పడసాగాడు భాను. రాత్రి పదిగంటల దాకా పేకాటకి వెళ్లకపోవటం, ఆదివారాలు తప్పని సరిగా ఏదో నోట్‌బుక్ పట్టుకుని మరీ అత్తయ్యగారింటికి వెళ్ళటం చేయసాగాడు. శంకర్రావుగారు ఇంజనీరే కాబట్టి, ఆదివారాలు అతనికి గండంగా గడిచేవి. ఆయన ఏదో ఒక సబ్జక్టు తీసుకుని అతడిని ప్రశ్నించేవారు. చర్చించబోయేవారు. వోనమాలు తెలియని భాను ఉక్కిరిబిక్కిరై ఏదో ఒక వంకన అక్కణ్ణుంచి తప్పించు

> **జరిగినకథ 2** · అల్లరి చిల్లరిగా తిరుగుతూ చెడు సహవాసాలకిలోనైన కొడుకు భానుని పాలిటెక్నిక్‌లో చేర్పించమంటూ చెల్లెలు కౌసల్య, బావ శంకర్రావుల దగ్గరికి పంపిస్తాడు సాంబయ్య. క్రమశిక్షణకి ప్రాణం ఇచ్చే శంకర్రావుగారిసంతానం రాజు,రాధలు. హాస్టల్లో చేరిన భాను చదువుకోకుండా సిగరెట్లు తాగుతూ పేకాడటం చూసిన శంకర్రావుగారు మందలిస్తారు.

కునేవాడు. అయినా ప్రతివారం వెళ్ళటం మాతం మానలేదు.

ఇందుకు కారణం— ఆయనని మరిపించి, మిగతా రోజులు తన ఛాయలకి రాకుండా చేసుకోవటం ఒకటైతే, బలమయిన మరో కారణం – రాధ !

* * *

ఆ రోజు సాయంత్రం కాలేజీ వదలగానే కాఫీ త్రాగి, రోడ్డు మీదికి బయల్దేరాడు సూరిబాబుతో కలిసి, భాను—

అలవాటుగా కాలేజీలోంచి వస్తున్న ఆడపిల్లల్ని గమనిస్తున్న భాను కళ్ళు ఒక్కసారి మెరిశాయి-వాళ్ళలో రాధని చూడగానే!

దగ్గరగా రావటంతోనే హుషారుగా పిల్చాడు—

''రాధా!'' అంటూ. గబుక్కున తలెత్తిన రాధ అతడిని చూసి, ''నువ్వా?'' అంది ఆశ్చర్యంగా.

''ఔను నేనే! కాలేజీ అయిపోయింది కదూ! బజార్లో కాస్త పనుండి బయల్దేరాను. ఇతను నా ఫ్రెండ్ సూరిబాబు. తను మా అంటీస్ డాటర్— రాధ'' పరిచయం చేస్తూ అన్నాడు.

''నమస్తే'' చొరవగా అన్నాడు సూరిబాబు.

రాధకీ తప్పలేదు.

''ఎక్కడికీ యిప్పుడు? ఇంటికేనా?'' అడిగాడు భాను.

''అవును.''

''కాఫీ తాగి వెళ్దురుగాని రండి'' అన్నాడు సూరిబాబు కల్పించుకుంటూ.

అతని ధోరణి రాధకి చిరాకు గలిగింది.

''నో. థేంక్స్'' అనేసి, మేం వస్తాం బావా'' అంది భానుకేసి తిరిగి.

''రిక్షాలో వెళ్ళవూ?'' అన్నాడు భాను.

''అవును. మా ఫ్రెండ్ యిల్లు 'నరేంద్ర థియేటర్' దగ్గరే! వాళ్ళింటికి వెళ్ళి, అక్కణ్ణుంచి వెళ్ళిపోతాను.''

''అయితే పదండి. మేమూ అటే!'' అన్నాడు భాను హుషారుగా. ఇహ తప్పదని పించి, అడుగులు కదల్చింది రాధ.

''మీరు నన్ను పరిచయం చేసుకున్నారు గానీ, మీ ఫ్రెండ్‌ని మాత్రం పరిచయం చేయ్యనేలేదు'' అన్నాడు సూరిబాబు పదడుగులు నడిచాక. చిరాకేసింది రాధకి. కోపంగా అంది.

''అవసరం అనిపించలేదు. అందుకే చెయ్యలేదు.''

గతుక్కుమని వూరుకున్నాడుసూరిబాబు. నలుగురూ కలిసి నడుస్తుంటే. రోడ్డుమీద వెళ్తున్న కాలేజీ స్టూడెంట్లు చూపులన్నీ వీళ్ళమీదే వున్నాయి. అది గమనించి సూరిబాబూ, భానుమూర్తి గర్వంగా ఛాతీ విరుచుకు నడుస్తుంటే, రాధకీ, ఆమె ఫ్రెండ్‌కీ సిగ్గుతో తల దించుకు పోతున్నట్లనిపించ సాగింది.

కొంతదూరం వెళ్ళేసరికి ఎవరో స్టూడెంట్స్ ఎదురయ్యారు. ''కంగ్రాచ్యులేషన్స్'' అనరిచాడు వాళ్ళలో ఒకడు.

నవ్వుతూ కన్ను గిలిపాడు వాళ్ళకేసి చూసి సూరిబాబు — అది గమనించిన రాధ అసహ్యం, కోపంతో మండిపోయింది. కానీ, ఏం చెయ్యాలో తోచక అలాగే నడవసాగింది.

''ఛీ ! యిలాంటి స్నేహితులేమిటి బావకి? ఇతనూ అలాటివాడే నన్నమాట !? నాన్న బావని ఎందుకు పెడసరంగా చూస్తారో! అనుకుంటోంది యిన్నాళ్ళూ ! ఇలాటి వాడని ఆయనకీ తెలుసేమో! ఛీ! యింకెవ్వడన్నా రోడ్డుమీద ఎదురయితే ఛస్తే మాట్లాడకూడదు.'' అనుకుంది మనసులో.

నరేంద్ర థియేటర్ మలుపు దగ్గరకు వచ్చాక.

''మేం యిటు వెళ్తాం'' అంది, లాంఛనంగా.

''ఒ. కె. ఆదివారం వస్తానని చెప్పు అత్తయ్యకి'' అన్నాడు భాను.

''థాంక్యూ ఫర్ ది కంపెనీ'' అన్నాడు సూరిబాబు.



"ఇంతకీ మీకు కావల్సినవేవో కొనవే లేదు బజార్లో" అంది కసిగా — రాధ.

"హ... హ... ఫర్లేదులెండి. వెళ్తూ కొనుక్కుంటాం. నిజానికి అంత అర్జంటుపేం కాదు — కాలక్షేపానికే బయల్దేరాం. "అంతే!" నవ్వుతూ జవాబిచ్చాడు సూరిబాబు.

"సిగ్గు లేకపోతేసరి! వెధవ వెకిలినవ్వు గూడా!" అనుకుంది రాధ.

మలుపు తిరిగాక హాయిగా గాలి పీల్చుకున్నారిద్దరూ.

"హమ్మయ్య! పీడ వదిలింది" అంది రాధ,

"ఎవరే వాళ్ళూ?" అందామె ఫ్రెండ్.

"ఆ మొదట పలకరించినతను — మా మామయ్య కొడుకు — వాళ్ళవూళ్ళో గాలికి తిరుగుతుంటే, ఎందుకూ కొరగాకుండా పోతున్నాడని మా నాన్న దగ్గరకు పంపాడు మామయ్య.

ఇక్కడ యిలాటి ఫ్రెండ్స్... చాలా బాగుపడతాడ్లే!"

జీవనపోరాటంలో...

ఈసడింపుగా అంది రాధ, తనకి వేసిన చిరాకునీ, కలిగిన అసహ్యాన్నీ పూర్తిగా ఆ మాటల్లో నింపుతూ.

9

నెమ్మదిగా రోజులు గడిచి పోతున్నాయి. మొదటి టరమ్ చూస్తూండగానే గడిచి పోవటం, పరీక్షలు రావటం జరిగాయి. ఏ సబ్జెక్ట్‌లోనూ నలభై మార్కులన్నా వస్తాయన్న నమ్మకం భానుకి కలగలేదు. అయినా ఆ నిజం ఎవరిదగ్గరా బయటపెట్టలేదతను—ముఖ్యంగాశంకర్రావుగారి దగ్గర. ఫర్లేదు.'బాగానే రాశాను!' అని మాత్రం చెప్పాడు. టర్మినల్ హాలీడేస్ కావడంతో ఆరోజే అతను వూరికి బయల్దేరాడు.

* * *

ఆ రోజుదయం లేచిన దగ్గర్నుంచీ మహాలక్ష్మమ్మ హడావిడికి అంతు లేకుండా వుంది.

"నీ కొడుకేం ఫారిన్ నించి రావట్లేదే! చదువుకోవటానికి వెళ్ళినవాడు — శలవులకి వస్తున్నాడు. మళ్ళీ పది, పదిహేన్రోజుల్లో వెళ్ళిపోతాడు. ఎందుకూ అంత హైరాన పడి పోతావ్?" అంటూ పరిహాసం చేసిన భర్త మాటల్ని గూడా ఆమె లక్ష్యపెట్టలేదు.

"మీకేం—మీరలాగే అంటారు. మూడు నెలలపాటు పెద్దాణ్ణి చూడకుండా వున్ని ఏళ్ళుగా ఎప్పుడూ వుండలేదండీ మనం! ఎప్పుడెప్పుడొస్తాడా అని ఎదురు చూస్తున్నాను నేను! అయినా మీకు మాత్రం లేదేమిటీ? ఏదో నేను నవ్వుతానని వూరుకుంటున్నారు గానీ—" అంటూ ఆయన మాటల్ని కొట్టిపారేసింది.

తల్లికన్నా ఎక్కువగా సంబరపడి పోతున్నారు — బాబూ, రజనీ, చిట్టీ! 'అన్నయ్యొస్తాడు' అంటూ వూరందరికీ చాటివచ్చారు గూడా, వాళ్ళందరూ నవ్వేసినా పట్టించుకోకుండా.

నిజానికి సాంబయ్యగారికి అంత ఉత్సాహంగా ఏమీలేదు కొడుకు వస్తున్నాడంటే

చాలా రోజుల తర్వాత కలుస్తాడన్న ఆసక్తి తప్పితే! ఆయనకున్న ఆలోచనల్లా 'వాడు అక్కడికి వెళ్ళాకనైనా ఏమన్నా దారిలో పడుతున్నాడా – లేదా?' అనే. బావగారు, "ఫర్వాలేదని" రాస్తున్నా, అనుకున్నంత సంతృప్తికరంగా వుండటంలేదు ఆ ఉత్తరాలు ఏదో మాట వరసకి రాస్తున్నట్టు వుంటున్నాయే తప్ప!

'ఏమోలే! తను మాత్రం కీడెందుకెంచాలి? బావగారి అజమాయిషీలో వాడు బుద్ధిగా మెలగడం నేర్చుకుంటున్నాడేమో! నలుగురు విద్యార్థుల్లో పడ్డాక, వాడూ బాధ్యత తెలుసుకు చదువుకుంటున్నాడేమో' అనుకున్నారు తనని తనే వోదార్చుకుంటూ.

ఆ సాయంత్రానికే వస్తున్నట్టు ఉత్తరం రాశాడు భాను. సాయంత్రం అతడు వచ్చేవేళకి ఏం చేసి వుంచాలా అని, ఉదయంనించీ ఆలోచిస్తోంది మహాలక్ష్మమ్మ. పొద్దున్నే బియ్యం దంపి, అరిశలు చేసింది. మధ్యాహ్నమంతా కూర్చుని జంతికలు చుట్టింది. సాయంత్రం అవుతుండగా పాయసం కాచింది.

"ఏమండీ, బస్టాండుదాకా వెళ్ళరూ? అబ్బాయి వచ్చే వేళయిందేమో" అంది భర్త దగ్గరకువెళ్ళి.

"ఏ బస్సులో వస్తాడనీ? వాడు వచ్చేసరికి పొద్దుగూకుతుందేమో – బెజవాడ నించి బస్సు అందాలిగా! అయినా బాబుని పంపించు. నేనెళ్ళలేనిప్పుడు –" అన్నారాయన. బాబూ, రజనీ బస్టాండుకి వెళ్ళారు.

ఏడున్నరకి వచ్చాడు భాను. బూటువేసి, ప్యాంట్, టక్ చేసిన షర్టుతో భానుని చూసి, అప్పుడే అతను ఇంజనీరైపోయినట్టుగా సంబరపడిపోయింది మహాలక్ష్మమ్మ.

కొడుకు చదివేది 'ఓవర్సీరు' కోర్సేనని పక్కింటి మీనాక్షి చెప్పినా, ఆమెమీద కోపం వచ్చిందేగానీ, అది ఇంజనీరు కోర్సు కాదని అనిపించలేదు ఆమెకి.

* * *

"ఏరా భానూ, బాగున్నావా?" మొహం చాటంత చేసుకుని కొడుకుని దగ్గరకు తీసుకుంటూ అడిగిందామె.

"ఆ! బాగానేవున్నానమ్మా" అంటూ నెమ్మదిగా తల్లి కౌగిలి విడిపించుకు కుర్చీలో కూర్చున్నాడు భాను.

"అత్తయ్యా, మామయ్యా, పిల్లలు అంతా బావున్నారా?"

"ఆహా! అందరూ బాగానే వున్నారు. నాన్న లేడా?"

"ఇందాకటిదాకా వున్నార్రా! యిప్పుడే కరణంగారితో ఏదో పని పడిందని వెళ్ళారు. యిప్పుడే వచ్చేస్తానని వెళ్ళారు" జవాబిచ్చింది మహాలక్ష్మమ్మ, "ఉడుకునీళ్ళున్నాయి. స్నానం చేస్తావా?"

"ఆ. చేస్తాను" అంటూ లేచి, సూట్‌కేసు తెరిచాడు భాను.

సాంబయ్య యింటికి వస్తూనే కొడుకుని ఆదరంగా పలకరించాడు.

"ఏరా? ఎట్లా చేశావ్ పరీక్షల్లో?"

"ఫర్వాలేదు నాన్నా. బాగానే రాశాను."

"ఏమోరా! ఆశలంతా నీమీదే పెట్టుకూర్చున్నాను. నువ్వు ఏట్లా గట్టెక్కి, మమ్మల్ని గట్టెక్కిస్తావో!"

"చాల్లెండి. మీవి మరీ విపరీతపు ఆలోచన్లు! వాడికేం, బంగారంలా చదువుతాడు." అంది మహాలక్ష్మమ్మ.

"నేనేమన్నానే! నేనన్నదీ అదేగా! బాగా చదవమనే!" అంటూ, కాళ్ళు కడుక్కోవటానికి దొడ్లోకి వెళ్ళాడాయన.

10

భాను వచ్చి వారం రోజులవుతోంది.

టౌన్లో, హాస్టల్లో గడిపి వచ్చిన భానుకి ఆ పల్లెటూర్లో, ఆ యింట్లో గడపటం–యుగాల్ని వెళ్ళదీస్తున్నట్టుంది. రోజూ ఉదయం ఏ ఎనిమిదింటికో లేచి, స్నానం చేసి కాఫీతాగి సెంటర్లో కిళ్ళీ షాపుకి చేరుకోవటం, అక్కడ పాత స్నేహితులతో పేకాటో, కారమ్సో ఆడుతూ కూర్చుని, ఏ ఒంటిగంటకో యింటికివచ్చి భోంచేసి పడుకోవటం – మళ్ళా మూడూ, నాలుగు మధ్య లేచి వూరిమీదకి బయల్దేరితే కాలవగట్టెంట, చేలవెంబడీ తిరిగి, రాత్రికి యిల్లు చేరటం.

రఘురాం పోరు పడలేక శలవల్లో పూర్తి చేసుకు తీసుకువస్తానని తెచ్చిన నోట్సులు, రికార్డ్సు వాటి తోవన అవి అలమరాలోనే పడుంటున్నాయి.

దీపావళి పండుగ నాలుగు రోజుల్లోకి వచ్చేసింది.


సాంబయ్యగారికి డబ్బు కటకటగావుంది.

'పిల్లలకి బట్టలు కొనాలి. ఎంతో కొంత పెట్టి టపాసూ కొనాలి. పండగ కాగానే భాను బయల్దేరితే, వాడికి డబ్బిచ్చి పంపాలి. ఎక్కడ తేవాలి యిదంతా?'

ఆలోచించి, ఆలోచించి చివరికి తనకి ఖాతా వున్న బట్టలకొట్లో మళ్ళీ పద్దు రాయించి, అందరికి తలోజతా బట్టలు తీసుకున్నారు.

ఆ బట్టలు చూస్తూనే అంతెత్తున ఎగిరాడు భాను.

(38 వ పేజీ చూడండి)



శిక్ష కుదిరింది

బండారు లక్ష్మి



"కమలా, క-మ-లా కమ్లా"

కృష్ణమూర్తి అరుపులకు వంటింట్లోంచి గబగబా పరిగెత్తు కొచ్చింది కమల, 'ఏం కొంపలంటుకున్నాయో' అనుకుంటూ.

"ఈ తెల్ల వెంట్రుక కొద్దిగ లాగెయ్యవోయ్!" అన్నాడు కృష్ణమూర్తి మొహం అదోలా పెట్టి "తెల్ల వెంట్రుక కాదండీ మూర్తిగారూ ముసలి వెంట్రుక" చేతులు తుడుచుకుంటూ వుడకంచి కమల దగ్గరగా వచ్చి 'పలితకేశమును' పెకలించే పనికి ఉపక్రమించింది

"అదే పొరపాటు దేరీజే లాటాఫ్ డిఫెరెన్స్ బిట్వీన్ తెల్ల వెంట్రుక అండ్ ముసలి వెంట్రుకా" అంటూ కమల నడుం చుట్టూ చెయ్యి వేసి బిగించి, ఆమె గుండెలకే తల ఆన్చాడు దొరికిందే సందని కృష్ణమూర్తి.

"అమ్మయ్య ఇదిగో మీ శత్రువు. యిక వదలండి."

కృష్ణమూర్తి వదల్లేదు చేతులు యింకా బిగించాడు

"మన్నించండి కృష్ణమూర్తిగారూ! నేను కార్యేషు దాసీ, శయనేషు రంభా ... పోర్టు ఫోలియోలు నిర్వర్తిస్తున్నాను గాని, ప్రస్తైము రంభని కాను. అంచేత మీరు నన్ను కరుణించి యీ ఖైదు విడిపిస్తే మీ కంచంలోకి శుభ్రమైన భోజనం వడ్డించ గలను. ఆ తరువాత మీ దయ." అతని తల నుంచి వచ్చే "క్రీమ్" వాసన ఆఘ్రాణిస్తూ అన్నది కమల అతని భుజం మీది చేతులు తీయకుండానే.

"కమలా, నీకు బొత్తిగా 'ఈస్థటిక్ సెన్సు' లేదోయ్."

"చిత్తం! అందుకే చింతిస్తున్నాను." అంది కమల బాధగా ముఖంపెట్టి.

"మీ పంచేంద్రియాలూ బాగా పని చేస్తున్నాయి కదా! మీ ముక్కుకి వంటింటిలో నుంచి వచ్చే వాసన — పాలు పొంగిపోయి నప్పటిదో, పప్పు మాడిపోతున్నప్పటిదో — తెలుస్తోందా? అలాగే నిలబడి కదిలే ప్రయత్నం చెయ్యకుండా అడిగింది కమల!

అదిరిపడి ఆమె నడుం వొదిలేసేడు కృష్ణమూర్తి.

"తొందరగా చూడు పప్పు మాడువాసనొస్తే అసలు తినలేం" అంటూ లేవబోయాడు గబాలున!

"ఏ వెధవపప్పు మాడిపోతే కూరవేసుకు తినొచ్చు లెద్దురూ! మీ తల అహా! ఎంత మంచి వాసనొస్తోందో?... నిన్న గీసుకున్న యీ గెడ్డం అకురాయిలా ఎంత బాగా వుందో? మిమ్మల్నిలా వదిలి నా కసలు ఆ "బ్లడీ" వంటింట్లోకి వెళ్ళబుద్ధి కావటం లేదు". నవ్వు నాపుకొంటూ చిలిపిగా చూస్తూ అతన్ని లేవనివ్వకుండా అన్నది కమల. కృష్ణమూర్తి బిక్కమొహం వేసేడు.

"ఇంత రసవత్తర ఘట్టాన్నొదిలేసి మాడిపోతున్న పప్పు గురించి ఆలోచిస్తున్నారా! మీ కసలూ..."

"ఈస్థటిక్ సెన్సు లేదు... సరేనా? మాటకుమాట అప్పజెప్పేశావుగా యిక పో వంటింట్లోకి. నీ నోట్లో నోరు పెట్టడం నాదే బుద్ధితక్కువ" మాట అందుకొని పూర్తిచేసేడు కృష్ణమూర్తి.

"మరే. యింత సేపట్నుంచి ఎదురు


మీ పిల్లలకు అధిక శక్తినిస్తుంది...
అగ్రస్థానం చేకూర్చుతుంది...
కోకో-రుచిగల బోర్న్‌విటా!
బోర్న్‌విటాలో ఇప్పుడు అధికంగా కోకో
ఉన్నది. దానిని మరింత రుచికరంగా-
ఆరోగ్యంగా చేసేందుకు
అంతేకాక బోర్న్‌విటా మాల్ట్, పాలు
మరియు పంచదారల పోషకత్వపు గుణాలతో
నిండియున్నది.
వేడి కప్పు పాలలో రెండు చెంచాలతో రుచికరమైన
పోషకత్వం గల పానీయం తయారవుతుంది. మీ
పిల్లలకు ప్రతిరోజూ బోర్న్‌విటా ఇవ్వండి. రోజుకు
రెండుసార్లు వారి ఎదిగే శరీరాలకు అమూల్యమైన
పోషకత్వం చేకూర్చేందుకు సహాయపడుతుంది.
మీకు గూడా బోర్న్‌విటా అవసరం. వారికి
తగ్గట్టుగా ఉండేందుకు!
క్యాడ్‌బరీస్
బోర్న్‌విటా
అధిక కోకో గలది అధిక రుచి, అధిక పోషకత్వం!
Cadbury's
Bournvita
The ideal health drink for strength, vigour and taste
With More Cocoa tastier healthier
450 g net
ఇప్పుడు!
75 పైసలు
రూ.1 ఆదా చేయండి
450 గ్రా విశేష రీఫిల్ ప్యాక్‌తో
సరుకు ఉన్నంతవరకే
సదుపాయం
OBM 8376A/TL

తిక్క కుదిరింది

గుండా నిలబడితే ఆఖరికి బుగ్గమీద కూడా నోరాన్పలేదు గాని...''

''ఖర్మరా బాబూ! నాకివాళ కంచంలోకి అన్నంవొచ్చే యోగ్యత లేదు. సర్వర్ సాంబయ్యేగతి.'' తలపట్టు క్కూర్చున్నాడు మూర్తి.

''మాడిపోతున్నది పక్కింటివారి పప్పు లెండి. మనపప్పు ''కుక్కర్''లో వుంది. అంచేత మీరు యీ చేతులు తీసేసి మళ్లీ ఓ అరగంట తలంతా శుభ్రంగా దువ్వేసు కోండి'' అంటూ బుగ్గగిల్లి మూర్తికి మళ్లీ ఆ అవకాశం యివ్వకుండా వంటిం ట్లోకి వెళ్లిపోయింది కమల.

తొమ్మిదిన్నరయింది. ఆఫీసుకెళ్ళడానికి సైకిలు క్రిందకు దించి ''ఏదో మర్చి పోయాను కమలా. మంచినీళ్ళు త్రాగడంలా వుంది'' అన్నాడు కృష్ణమూర్తి సాగనంప డానికి వచి న కమలతో.

''మీరు మర్చిపోయింది నా దగ్గర పదిలంగా వుందిగాని, ఈ వక్కపొడి వేసు కొని యిక బయలుదేరండి. టైమయ్యే వరకూ సరసాలాడడం మళ్లీ ఆదరా బాదరా సైకిలు తొక్కడం...''బెదిరించింది కమల.

''అసలు కమలా? నువ్వు నాకు మొగుడివా, నేను నీకు మొగుడినా''నెమ్మదిగా అడిగాడు కృష్ణమూర్తి సీ రి య స్ గా మొహంపెట్టి.

''సాయంత్రం తొందరగా వచ్చెయ్యండి ఆ సంగతేదో తేల్చేద్దాం. మీరిక సైకి లెక్కకపోతే అందరిళ్లల్లోనూ పనులాగి పోతాయి. ఆడ తలకాయలన్నీ కిటికీల దగ్గరకొచ్చేసేయి!'' దిగులుగా ముఖం పెట్టి అంది కమల.

ఎదురింటి కిటికీలోంచి ఒక రామారావు తినేసేలా చూస్తున్నాడు.

''ఐదింటికే, వంట చేసేసి సిద్ధంగా వుండు'' అంటూ కన్నుగీటి హుషారుగా సైకిలెక్కి వెళ్లిపోయాడు కృష్ణమూర్తి.

తలుపులు వేస్తూ య థా లా పం గా ఎదురింటి వైపు చూసింది. అతనింకా అలాగే చూస్తున్నాడు కాళ్ళురెండూ ఎవరో అక్కడే కొట్టేసినట్టు. కమలకు అసహ్యం పుట్టుకొచ్చింది. త లు పు భడాలుమని శబ్దంచేస్తూ వేసి, వచ్చి మం చం మీ ద

పడుకుంది. మంచంమీది తలగడ సువాసన కొడుతోంది. కృష్ణమూర్తి తలపుకొచ్చేడు. పేరు కృష్ణమూర్తిగాని, ఎంత సంస్కార వంతుడు. మొన్నెప్పుడో... "మీకేం ఆఫీసులో టైపిస్టుతో సరసాలాడుతూ కూర్చుంటారు. నాకిక్కడేం తోచడం లేదు." అంది నవ్వుతూ, కృష్ణమూర్తి బాధగా మొహం పెట్టి.

"అలా అనకు కమలా, మీ ఆడవాళ్ళని మీరే తక్కువగా అంచనావేస్తే మగవాళ్లేం గౌరవిస్తారు చెప్పు. ఏదో యింట్లో సహాయంగా వుంటుందని వుద్యోగం చేస్తారుకాని మొగాళ్లతో సరసాలాడ్డానిక్కాదు. ఏం మాట్లాడితే ఏ అర్థాలు తీస్తారోనని వాళ్లు చాలా జాగ్రత్తగా వుంటారు. ఎక్కువ మాట్లాడితే వాగించడానికి చూస్తారు. తక్కువ మాట్లాడితే తలబిరుసు, పొగరు అంటారు. పాపం ఆడవాళ్లు ఆఫీసులో వుద్యోగం చెయ్యడం కత్తిమీద సాములా వుంటుంది." అన్నాడు సానుభూతిగా.

కమల చాలా నొచ్చుకుంది. ఆడవాళ్ళ గురించి చదువుకొని కూడా చటుక్కున అలా మాట్లాడేసి నందుకు.

ఇల్లంతా సర్ది మొహం కడుక్కొని 'వాడ్‌హౌస్' నవల తీసింది కమల కాసేపు చదువుకోవచ్చని.

పుస్తకం యింకా తెరవనేలేదు "కమలక్కా నిద్రపోయావా" అంటూ వచ్చింది రాధ; ఎదురింటి రామారావు భార్య.

అంతకు ముందున్న యిల్లు సౌకర్యంగా లేదని నానా యాతనపడి ఈ యిల్లు సంపాదించాడు కృష్ణమూర్తి. అన్ని సౌకర్యాలూ వుండి ఎక్కచ్చిగా వున్న ఈ యింట్లోకి రావడం, వాళ్లాయనకు ఆఫీసరు ప్రమోషను వొచ్చినంత సంబరం కలిగించింది కమలకు. వచ్చిన మర్నాటినుంచే రామారావు చూపుల వేట ప్రారంభమయింది. మూడవ నాటి నుండి రాధ రాకపోకలు ప్రారంభ మయ్యాయి. ఈ రామారావు చూపుల్లేక పోతే లోకాలిటి కూడా చక్కగా వుంది అనుకుంది కమల.

రాధ పచ్చని శరీరంతో, కొంచెం పొట్టిగా గున్నమామిడిలా వుంటుంది. రామారావు ఆఫీసు కెళ్లగానే యిల్లు సర్దేసి తాళంవేసి కమల దగ్గరకొచ్చి ఒక గంట



మచిలీపట్నం, స్పందన సాహితీ సమాఖ్య వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి కళాప్రపూర్ణ డా. దాశరథి. వేదికపై కావిలిపాటి విజయలక్ష్మి, ఐ. ఏ. యస్. అచ్యుతవల్లి, సభాధ్యక్షులు శ్రీ ముమునూరి జగన్నాథరావు, శ్రీ విహారిలను చూడవచ్చును.

కబుర్లుచెప్పి ఆవలింతలు రాగానే యింటికెళ్లి నిద్రపోవడం రాధ దినచర్య అయిపోయింది.

"నువు చక్కగా సన్నగా సైరాబానులా వుంటావక్కా" అంది రాధ కుర్చీలో మఠం వేసుకూర్చొని.

ఆ మాటలు ఆవిడని కానవిపించి "సైరాబానెవరు రాధా" అంది కమల కుతూహలంగా రాధ కళ్లల్లోకి చూస్తూ.

"హిందీ సినిమాల్లో వేస్తుందిట గదూ. దిలీప్‌కుమార్ భార్యట" అంది రాధ నాకు తెలియదనుకున్నావా అన్నట్టు మొహం పెట్టి.

"నీ కెవరు చెప్పేరు ?" యధాలాపంగా అడిగినట్టు అడిగింది కమల.

"ఇంకెవరు చెప్తారు ! మా ఆయనే" అంది నీకీమాత్రం తెలియదా అన్నట్టు మొహంపెట్టి రాధ.

మొన్న నొకసారిమిఠాయి వుండలు పెట్టి తినమంటే "తీపితింటే లావయిపోతారట కమలక్కా, నేను తినడం మానేసేను" అంది రాధ ఆ పని చెయ్యడం తనకేమాత్రం యిష్టం లేనట్టు మొహం పెట్టి. "నీకు సన్నబడదామన్న పాడు బుద్ధెందుకు పుట్టింది? నేను లావవ్వాలని నానా గడ్డి తింటున్నాను" అంది కమల నవ్వుతూ.


"మా ఆయన అస్తమానం లావైపోతున్నావ్. మీ కమలక్క చూడు చక్కగా సన్నగా ఎలావుందో అంటున్నారు. అందుకు నిలా సన్నబడదామని స్వీట్లు మానేశాను" అంది రాధ అమాయకంగా. పరీక్షగా చూస్తే రాధ కొద్దిగ చిక్కినట్లే కనిపించింది. కమల లోలోపలే నిట్టూర్చి పూరుకుంది.

కమల చిన్నప్పట్నుంచీ ఎండ కన్నెరుగనిది కాదు. కో ఎడ్యుకేషన్ కాలేజీలో చదివింది. మగపిల్లల చూపులు విసుర్లు చాలా సరదాగానే భరించేది.

చాలామంది అబ్బాయిలు కమలతో స్నేహానికి వుర్రూతలూగేవారు. కమల సినిమాకెళ్తుందని తెలిస్తే చాలు బాల్కనీలో కనీసం రెండు వరుసలు కాలేజీ కుర్రవాళ్లతో నిండిపోయేవి. కమల తన గొప్పతనానికి అప్పుడప్పుడు గర్వపడేది కూడా! యిప్పుడీ గొడవ మహా తలనొప్పిగా తయారయింది కమలకు. పెళ్లి చేసుకొని కాపురం చేసుకుంటున్న మనిషి యింకో యిల్లాలి వైపు తినేసేలా చూస్తుంటే కమలకు కారం రాసుకున్నట్టుంటుంది. రామారావుకి, కృష్ణమూర్తికి చెప్పి బుద్ధి చెప్పిస్తేనో! నాకు కిటికీ దగ్గర నిలబడ్డం అలవాటు. మీ ఆవిడకోసం కాదు నేన్నిలబడత అంటాడేమో. అనవసరం గొడవా గోలాను. తన బి. ఎ. చదువు యిటువంటి సమస్యలు పరిష్కరించుకోడానికి ఏ మాత్రం పనికి రాలేదు. అనుకుంది కమల గట్టిగా నిట్టూరుస్తూ.

యింకో నాలుగు రోజులు పోయాక "కమలక్కా, నిన్న నువ్వేసుకున్న ముడిలాగ నాక్కూడా పెద్ద ముడి వెయ్యవూ" అంటూ పిన్నులూ, బన్ తీసుకొచ్చి ఎదురుగా కూర్చుంది రాధ.

నిన్న సాయంత్రం కమల పెద్దముడి వేసుకొని, చెవులకు రింగులు పెట్టుకొని



తిక్క కుదిరింది

కృష్ణమూర్తి కూడా షాపింగ్ కెళ్ళింది. టర్నింగ్‌లో రామారావును చూసి "నువ్వు చూసేవా నాయనా, నీ కంటబడకుండా మాత్రం నాకు రోజు గడవడం లేదు" అనుకుంట్లూ విసుక్కుంది కమల.

"నీకు ముడి బావుండదు రాధా, రిబ్బన్‌తో కట్టుకొని వదిలేస్తే చక్కగా వుంటుంది" అంది కమల.

"నీకూ నాకూ నచ్చితే సరిపోయిందా. ఆయనకు నచ్చొద్దూ" అంది రాధ.

"ఆయనకు నచ్చేలా వుండడమేనా నీ పని. గంగిరెద్దులా అన్నిటికీ తలూపడానికి నీకు సిగ్గులేదూ. నువ్వేం తోలుబొమ్మవా ఎలా ఆడిస్తే అలా ఆడ్డానికి?" అంది తీక్షణంగా కమల. రాధ కళ్ళనిండా నీళ్ళు పెట్టుకుంది మాట్లాడకుండా.

"నిజమే రాధా. ఎవరి అందం వాళ్ళది. నీలా బొద్దుగా పచ్చగా అవ్వాలంటే మాత్రం నే నవ్వగలనా. నీ వుంగరాల జుట్టు నాకు కావాలంటే తెచ్చుకోగలనా, మీ ఆయనకు బుద్ధి లేకపోతే నీ కైనా వుండొద్దూ" రాధ జుట్టు నిమురుతూ అంది కమల. రాధ కళ్ళు తుడుచుకొని చెప్పింది.

"రామారావు ప్రతిదానికి కమలను పోల్చి రాధను దెప్పుతాడట. ఆవిడ కట్టుకున్న చీర చూడు ఎంత అందంగా వుందో, నువ్వూ కొంటావు బోల్డంత డబ్బుపోసి అమ్మమ్మ చీరలు. అసలు నీవు ఏ చీర కట్టినా ఆ చీర అందమే పోతుంది అంటాడట. ఆవిడ చూడు సన్నగా బొమ్మలా ఎలా వుందో. నువ్వు నడుస్తుంటే చిన్న ఏనుగుపిల్ల నడుస్తున్నట్టే" అంటాడట. రాధ మనసులో చాలా బాధపడుతూ చెప్పింది.

"అతను చెప్పినట్టు నువ్వు వింటున్నావు బాగానే వుంది. నువ్వు చెప్పినట్టు అతను వింటాడో లేదో అడిగి చూడు" అని చెప్పి పంపించింది రాధను.

"కమలక్క వేసింది ముడి బావుందా" మామూలుగా అడిగింది రాధ, ఆఫీసునుంచి వచ్చిన రామారావుకి కాఫీయిస్తూ.

"బ్రహ్మాండగా వుంది. నువ్వు రెండు జన్మలెత్తినా అలా వేసుకోలేవు. సినిమా కెళ్దామేమిటి" హుషారుగా అడిగాడు రామారావు.

"వెళ్దాం కాని..." అంటూ అర్ధోక్తిలో ఆగిపోయింది రాధ.

"చెప్పు సంశయం ఎందుకు" ఆసక్తిగా అడిగాడు రామారావు.

"మీరుకూడానే, కమలక్క మొగుడు కృష్ణమూర్తిలాగ టకప్‌చేసుకొని, టై కట్టుకొని, బూటేసుకుంటే బావుంటుందండీ" గారంగా అడిగింది రాధ.

రామారావు ముందు తెల్లబోయి రాధవైపు అర్థం కానట్టుచూసేడు.

"నిజమేనండి, మీ రెప్పుడూ షర్ట్ బయటే వేసుకుంటారు. నిన్న తను నీలం ఫేంటులో తెల్లచొక్కా దోపుకుంటే ఎంత బావుంది. మీకూ వుందిగా నీలం ఫేంటు తెల్లచొక్కా" అమాయకంగా మొహం పెట్టి అంది రాధ. మీరు చెప్పినట్లల్లా వింటాను, ఈ ఒక్క కోర్కె తీర్చలేరా అన్నట్టుంది రాధ మొహం.

రామారావుకున్న బొజ్జమీద టకప్ చేసుకుంటే అసహ్యంగా వుంటుంది రెండు పొట్లలయినట్టు. బెలూన్ మధ్య దారం కట్టు కట్టినట్టు. కాలుతున్న యిస్త్రీ పెట్టెతో చురకేసినట్టయింది రామారావుకి.

"నీమొహం ఎవడో కృష్ణమూర్తిలాగా, కన్నయ్యగాడిలాగా వుండవలసిన ఖర్మ నాకేం పట్టింది. నేను నేనులా వుండడమే నా కిష్టం. నువ్వాముడి విప్పేసి చక్కగా రిబ్బన్‌తో కట్టుకో. ఎవరో ముడేసుకున్నారని నువ్వు ముడేసుకోవడ మెందుకు? పద సినిమాకెళ్దాం మనం యింకొకళ్ళని యిమిటేట్ చెయ్యవలసిన పనేవీ లేదు. మనం మనలాగే వుందాం" అన్నాడు రామారావు.

"మరి?" అని తిరగేసి అడగలేదు భారతనారీమణి రాధ. అమ్మయ్య అనుకుంటూ ముడి పిన్నులు తీయడం ప్రారంభించింది.

"తమ యింటివైపు చూడకుండా మెట్లు దిగిన రామారావుని, కష్టపడి వేయించుకున్న ముడివిప్పేసి, జుట్టును రిబ్బన్‌తో కట్టి ఠీవిగా నడుస్తున్న రాధను చూసి.

"పిడి తిక్క కుదిరినట్టుంది. అమ్మయ్య బతికించావురా దేవుడా" అనుకుంది కమల తేలికపడ్డ మనసుతో.


ఒక్క ఓడోమాస్ మాత్రమే ఖచ్చితంగా దోమలబారినుండి 2 విధాలుగా కాపాడుతుంది...

మీరు రాత్రంతా హాయిగా నిద్రపోయేందుకు తోడ్పడుతుంది.

ఓడోమాస్ మరే యితర దోమల నివారిణి సమకూర్చని రీతిలో రక్షణ సమకూరుస్తుంది:

1 

దీని వాసన దోమలను దూరంగా ఉంచుతుంది.

2 

దీనిలోగల ప్రత్యేకమైన మూలపదార్థం దోమల బారి నుండి మీ చర్మాన్ని కవచంగా కాపాడుతుంది...రాత్రంతా.

ఇక, ఓడోమాస్ భారతదేశంలో అత్యధికంగా అమ్మబడుతున్న దోమల నివారిణి అంటే ఆశ్చర్యమేముంటుంది మరి!

దోమల బాధకు గురికాకండి—

ఓడోమాస్

అందుబాటులో ఉంచుకోండి!



మచ్ఛర్ కా దుశ్మన్

ఇది పసిపాపల మృదువైన చర్మానికి కూడా నిరపాయకరమైనది.

బల్సారా —సౌఖ్యమైన జీవనానికి అధునాతన సాధనాలు

BALSARA బల్సారా అండ్ కంపెని (ప్రై) లి
40, నగీన్‌దాస్ మాస్టర్ రోడ్, బొంబాయి-400 023.

CHAITRA-BLS 85 TEL

టూకీగా టాకీ న్యూస్

★ కౌముదీ పిక్చర్స్ వారి ''నాయుడుబావ'' వర్ణ చిత్రం అక్టోబర్ ఒకటి నుంచి 11 వరకు మదరాసులో జరిగింది. ఈ చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.

★ బాలాజీ చిత్ర వారి ''మంచిబాబాయ్'' వర్ణ చిత్రం అక్టోబర్ 12 న, హైదరాబాదుకు 12 మైళ్ల సమీపాన వున్న ఒక చిన్ని గ్రామంలో ప్రారంభమైంది. శ్రీ టి. కృష్ణ దర్శకుడు.

★ ప్రపూర్ణ మూవీస్ వారి కొత్త చిత్రంలో నటించడానికి శ్రీ అక్కినేని అంగీకరించినట్లు వార్త.

★ మారుతీ కంబైన్స్ వారి కొత్త చిత్రానికి ''అల్లరి బుల్లోడు'' అని పేరు పెట్టారు. జి. సి. శేఖర్ దర్శకుడు.

★ ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి ''పాపం ... పుణ్యం'' చిత్రానికి బి. వి. ప్రసాద్ దర్శకుడు. ''సూర్యచంద్రులు'' తరువాతి చిత్రంగా అది వుంటుందని, తెలుస్తోంది.

జి.వి.జి. పేజీ

హిందీ చిత్రాలకు మన దర్శకులు

దాసరి నారాయణరావు విజయావారి ''స్వర్గం నరకం'' హిందీ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న విషయం సర్వ విదితమే. కొత్తగా కె. విశ్వనాథ్ కూడా హిందీ సినిమా రంగంలోకి అడుగెట్టారు. ప్రేమ్‌జీ నిర్మించే హిందీ ''ఓ సీత కథ'' చిత్రానికి ఆయనే దర్శకుడు. రోజారమణి పాత్రను రేఖ, శుభ పాత్రను శుభే ధరిస్తోంది. వీళ్ళిద్దర్నూ అప్పచెల్లెళ్ళని అందరికీ తెలుసు. విశ్వనాథ్ దర్శకత్వం నెఱపే మరో హిందీ చిత్రం ''సిరిసిరి మువ్వ''. ఇందులో ఋషికపూర్ పక్కన జయప్రద నాయిక.

స్వర్గసీమ

సంతానం కోసం పరితపించే ఆదర్శ గృహిణిగా ప్రభ, నర్తకిగా కళారాధనకు అంకితమై — విధివశాన బిడ్డకూ, కళకూ కూడా దూరమైన పాత్రలో మంజుల పోటీపడి నటిస్తున్న చిత్రం శ్రీదేవీ ఆర్ట్ కంబైన్స్ ''స్వర్గసీమ''. పి. సి. రెడ్డి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఆయన తమ్ముడు పి. కొండారెడ్డి నిర్మించే ఈ చిత్రంలో శ్రీధర్, నరసింహరాజు, అల్లు రామలింగయ్య, పండరీబాయి, రాధికాకిరణ్, పద్మాంజలి, బేబీరాణి, బేబీ వరలక్ష్మి నటవర్గం. మాటలు : అప్పలాచార్య, సంగీతం : మహదేవన్, ఛాయ : లక్ష్మణ్‌గోరే, శిల్పం : పి. రంగారావు, ప్రొడక్షన్ : వి. వి. కుమార్, సహకార దర్శకత్వం : మన్నె రాధాకృష్ణ, నిర్మాణ పర్యవేక్షణ: పి.బలరామ రెడ్డి, ఎన్. పరంధామరెడ్డి, బి. ఎ., బి. ఎల్.

పాటల రికార్డింగ్ షూటింగ్ ఒకే రోజున

కవితా ఆర్ట్ ప్రొడక్షన్స్ పతాకంలో డి. వి. ఎస్. రాజు నిర్మించే కొత్త ఈస్ట్‌మన్ కలర్ చిత్రానికి పాటల రికార్డింగ్‌తోపాటు షూటింగ్ కూడా సెప్టెంబర్ 29న విజయా గార్డెన్స్‌లో ప్రారంభింపబడడం ఒక విశేషం. ''మంచోడు దొరికాడు మంగళవారం! మారుతుంది జాతకం బుధవారం'' అనే సి. నారాయణరెడ్డి గీతాన్ని పి. సుశీల గానంతో సంగీత దర్శకుడు మహదేవన్ ధ్వని ముద్రిక చేయిస్తుంటే, విజయా గార్డెన్స్‌లోనే మరోచోట కె. విశ్వనాథ్ దర్శకత్వంలో తొలి దృశ్యం చిత్రీకరించబడింది. బాబు, రత్తి నడిచి వెళ్తుండగా — బాబు హఠాత్తుగా ఆగి ధ్యాస నిష్టలో వుండిపోవడం చూసి రత్తి చకితురాలై, ''అదేంటయ్యో! ఎవరికి దణ్ణం?'' అంటూ చిపిగా చూసింది. ''ఆ శ్రీనివాసుడికి'' అంటూ కళ్ళు తెరిచిన బాబును ''ఎందుకూ?'' అనడిగింది రత్తి. ''శుభం కలగాలని... అలవాటు లేంది ఒక ఆడపిల్ల వ్యవహారం నా నెత్తినేసుకున్నాగా? మరి మాట నిలవొద్దూ?'' అన్నాడు బాబు. ''అమ్మో! అందుకా దణ్ణం?'' అంటూ మరింత నిర్ఘాంత పోయింది రత్తి. బాబుగా శోభన్‌బాబు, రత్తిగా జయసుధ పాల్గొనే ఈ చిత్రంలో సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు యితర



ముఖ్య భూమికలు నిర్వహిస్తారు. మాటలు : జూనియర్ సముద్రాల, ఛాయ : జి. కె. రాము, శిల్పం : సూరపనేని కళాధర్, కూర్పు : కె. బాబూరావు, కో డైరెక్టర్ : పి. వి. రామారావు.

మల్లెపూవు

దీపావళి కానుకగా విడుదలయ్యే చిత్రం సమతా ఆర్ట్స్ ''మల్లెపూవు.'' శోభన్‌బాబు, లక్ష్మి, జయసుధ, కె. విజయ, శ్రీధర్, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, గిరిబాబు, కె. వి. చలం, మాడా వగైరా నటవర్గం. రచన : ఆత్రేయ. సంగీతం : చక్రవర్తి. ఛాయ : ఎస్. వెంకటరత్నం. శిల్పం : ఎస్. కృష్ణారావు. కూర్పు : అంకిరెడ్డి. వి. మధుసూదనరావు దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఎ. కె. ఛటర్జీ, వి. ఆర్. యాచేంద్ర నిర్మాతలు,

పైన : 'చరిత్రహీనులు'లో ప్రభ, రోహిణి

తొలిరేయి గడిచింది

''మా చిత్రం నవంబర్ మొదటివారంలో విడుదలవుతుంది'', అన్నారు డైరెక్టర్ కె. ఎస్. రామిరెడ్డి. సృజనా కంబైన్స్ పతాకంలో ఎం. గోపాలకృష్ణారెడ్డి నిర్మించిన ''తొలిరేయి గడిచింది'' చిత్రంలో మురళీమోహన్, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, మోహన్ బాబు, జయచిత్ర, విజయలలిత, రమాప్రభ, మాడా, సారథి పాల్గొన్నారు. రచన : గణేశ్ పాత్రో. సంగీతం : సత్యం. శిల్పం : భాస్కర రాజు. ఛాయ : రామచంద్రబాబు. గీతాలు : దాశరథి, ఆరుద్ర, ఆత్రేయ, సి. నారాయణరెడ్డి. ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : ఎం. రామారావు. అసోసియేట్ ప్రొడ్యూసర్స్ : భక్తవత్సలరెడ్డి, రవీంద్రరెడ్డి.

చల్ మోహనరంగ

''కాస్తలో ప్రమాదం తప్పిపోయిందిగాని, లేకపోతే ఈ కనుగుడ్డుకే బలమైన దెబ్బ తగిలివుండేది'', అన్నారు మోహన్‌బాబు ఇటీవల ఆయన కంటికి వున్న కట్టు చూసి ఏమిటని అడిగినప్పుడు. ''చల్ మోహనరంగ - చిత్రం క్లయిమాక్స్ సీన్‌లో — ఫైటింగ్‌లో తగిలింది దెబ్బ. రెండు మూడు రోజుల్లో ఈ కట్టు తీసేయవచ్చని వైద్యులు అన్నారు. ఆ తర్వాత మామూలుగా షూటింగ్‌లో పాల్గొనవచ్చు'', అన్నారు మోహన్‌బాబు. కృష్ణ హీరోగా బి. భాస్కరరావు దర్శకత్వంలో పి. త్రినాధరావు నిర్మించే ఫణి మూవీస్ ''చల్ మోహనరంగ'' చిత్రంలో ఇంకా దీప, జానకి, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, రావుగోపాలరావు, ధూళిపాళ, కె. కె. శర్మ, జయమాలిని యితర తారాగణం. మాటలు : గొల్లపూడి. గీతాలు : ఆత్రేయ, సి. నారాయణరెడ్డి. సంగీతం : బి. శంకర్. ఛాయ : పుష్పాల గోపాలకృష్ణ. శిల్పం : కొండపనేని రామలింగేశ్వర రావు.

విజయనిర్మల దర్శకత్వంలో మూడు చిత్రాలు

''సంఘం చెక్కిన శిల్పాలు'' చిత్రం కాక డిసెంబర్ నించి ఆదుర్తి ఆర్ట్స్ వారి చిత్రానికి, జనవరినించి ముగ్గురు హీరోలతో విజయకృష్ణ మూవీస్ నిర్మించే వర్ణ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నట్లు విజయనిర్మల తెలియజేశారు.

టైటిల్స్ రిజిస్టర్ చేయబడిన కొత్త చిత్రాలు

శ్రీ పద్మావతీ పిక్చర్స్ ''దొంగల దోపిడి'', చేతనా ఇంటర్నేషనల్ ''ఆదిమానవి'', సుబ్బు ప్రొడక్షన్స్ ''ఆదర్శ కథానాయకుడు'', లక్ష్మి ఫిల్మ్స్ ఇంటర్నేషనల్‌వారి ''దిష్టిబొమ్మ'', కృష్ణ ప్రొడక్షన్స్ ''కర్పూర నీరాజనం'', ఆండాళ్ ప్రొడక్షన్స్ ''మరో చరిత్ర'', నేతాజీ ప్రొడక్షన్స్ ''నవతరం'', కళాప్రియా ఫిల్మ్స్ ''ప్రేమ సామ్రాజ్యం'', జగపతి పిక్చర్స్ ''తోడు దొంగలు'', విశ్వశాంతిపిక్చర్స్ ''కంచు కాగడా''. ★



తెల్ల జుట్టు,
జుట్టుకు వేసే
రంగుల గురించి మీ
మూఢ నమ్మకాలన్నిటినీ
తేలికగా కొట్టివేస్తున్నది
గోద్రెజ్
జుట్టు తెల్లబడటం సహజం
అవును, నిశ్చయంగా. కాని తెల్ల జుట్టును అలాగే వదిలేయడం మాత్రం అసహజం ఎందుకంటే, గోద్రెజ్ వారు జుట్టుకు రంగు వేసుకోవడాన్ని షాంపూ చేసుకోవడమంత సహజంగా, అంతే సులభంగా రూపొందించారు.
తెల్ల జుట్టు ఉంటే 'కొట్టవచ్చినట్టుగా' కన్పిస్తుంది!
తెల్ల జుట్టు 'కొట్టవచ్చినట్టుగా' కన్పించడమే కాదు, అందువల్ల మీరు ఏళ్లు పైబడినట్టుగా కూడా కన్పిస్తారు. కావలిస్తే మీ స్నేహితుడి నడగండి
ఎవరంత కష్టపడి జుట్టుకు రంగు వేసుకుంటారు?
ఎవ్వరూ చెయ్యరు. అందుకే గోద్రెజ్ వారు తనంతట తానే వ్యాపించే హేర్ డైని మీకందిస్తున్నారు. ఎంతో శ్రమపడి జుట్టును విడదీసి రంగు వేసుకోనక్కర్లేదు. మీరు చెయ్యవలసిందల్లా ఈ హేర్ డైని జుట్టుకు పట్టించి నురుగు వచ్చేలా రుద్దడమే. కాస్సేపు ఆగి తరవాత దాన్ని కడిగి వేయాలి. ఎంతో సులభం కదూ!
రంగు వేసుకోవడం వల్ల జుట్టుకు హాని కలగదా?
కొన్ని పాత రకం హేర్ డైల వల్ల తప్పకుండా హాని కలగవచ్చు. అందుకే గోద్రెజ్ హేర్ డై ప్రత్యేకంగా రూపొందించబడింది. దీనిలోని 'హేర్ కండిషనర్' వల్ల మీ జుట్టు ఆరోగ్యంగా నిగనిగలాడుతూ ఉంటుంది.
భారతదేశపు మొట్టమొదటి తనంతట తానే వ్యాపించే హేర్ డై!
గోద్రెజ్
పర్మనెంట్ హేర్ డై
—జుట్టుకు రంగు వేసుకోవడంలో 'శ్రమ' లేకుండా చేస్తుంది. అంచేత, దీనితో మీరు మీ వయస్సును తగ్గించుకోవచ్చు.
Godrej Permanent hair dye
ప్రత్యేక డిస్కౌంట్ పొందండి రూ. 1/- తగ్గింపు.*
పురుషుల కోసం మరియు స్త్రీల కోసం 2 రంగుల్లో.
సహజమైన నలుపు
గాఢమైన గోధుమ రంగు
*త్వరపడండి! సరుకు ఉన్నంతవరకే ఈ కానుక!
CASGS-109 244 TEL



విజయామాధవీ పిక్చర్స్ చిత్రంలో ఒక దృశ్యం

సినిమా

ముగ్గురు "మహా"లు కలిసిన దాసరి చిత్రం

దేవీ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి ప్రతిష్ఠాత్మక వర్ణచిత్రం ''దేవదాసు మళ్లీ పుట్టాడు'' రెండో షెడ్యూలును ప్రవేశించాడు

ఈ చిత్రంపట్ల ప్రేక్షకులు యిప్పట్నుంచే ఎన్నెన్నో వూహలు ఆశలు పెంచుకుంటూ, దర్శకుడు శ్రీ దాసరి, నాయకుడు శ్రీ అక్కినేనికి వుత్తరాల వర్షం కురిపిస్తున్నారు

''దేవదాసు మళ్లీ పుట్టాడు'' వర్ణచిత్రంలో, ఒక అపూర్వ సమ్మేళనం సంభవించడంకూడా శుభ సూచకమే అదేమిటన

శ్రీ దాసరి. శ్రీ అక్కినేని. శ్రీ నారాయణ రావు వాణిశ్రీ ప్రజా దర్శకుడు. సావిత్రి కలిసి పనిచేస్తున్న **మొదటి** చిత్రం యిది

ఈ చిత్రంలో ''స్వప్నసుందరి'' జయప్రద, శ్రీ అక్కినేనితో శృంగార నాయికగా నటిం., సహాయ పాత్రలను గుమ్మడి, కాంతారావు, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగియ్య, మోహన్‌బాబు పోషిస్తున్నారు

ఇదొక యజ్ఞం

''దేవదాసు మళ్లీ పుట్టాడు'' చిత్రాన్ని ఒక యజ్ఞంగా భావిస్తున్నారు అందులో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు

శరత్ సృష్టించిన, అక్కినేనిగారు అద్వితీయంగా నటించిన ''దేవదాసు'' ఎప్పటికీ చిరంజీవిగానే వుంటుంది గాబట్టి శ్రీ దాసరి తన నూతన సృష్టిపట్ల ఎంతో జాగ్రత్త వహిస్తూ ఆ చిత్రానికి తనదానికి కంపేరిజన్ రాకుండా సరికొత్త కధను, విధానాన్ని ప్రిపేర్ చేసుకున్నారు

అలాగే శ్రీ రాజేశ్వరరావు ఆ ''దేవదాసు'' చిత్రంలోని పాటలను అసమానంగా పేర్కొంట్టూ, కొత్త ''దేవదాసు మళ్లీ పుట్టాడు''లో జనరంజక మయ్యే స్వరాలను సమకూరుస్తున్నారు

ఒక సంచలన చిత్రాన్ని నిర్మిస్తున్న వెంకటేశప్ప పాండురంగప్ప శ్రీనివాసులు గారిని అభినందించాలి విజయీభవ!

రాజధాని నగరంలో మేడమ్ పథకాలు

''మీనా'' నవలను, ''కవిత''ను యెంతో నేర్పుతో మలచిన ''మేడమ్'' విజయనిర్మలగారిని, అగ్రశ్రేణి ఉత్తమశ్రేణి దర్శకురాలు అని అంటే ... ఎవ్వరికీ అభ్యంతరం వుండదను కుంటాను

ఆమెది స్వర్గీయ కె వి రెడ్డిగారి స్కూల్ ఆమె సెట్స్‌లో పని చేస్తున్నప్పుడు ఒక్క నిమిషంకూడా వృధా కాలయాపన చెయ్యరు ''క్విక్''గా నిర్ణయాలు తీసుకుని, వాటిని ఆచరణలో పెట్టగల 'క్రియేటివ్ జీనియస్''

ఆమెకూడా రాజధానీ నగరంలో రెండు చిత్రాలను తలపెట్టినట్టు, ''సూర్యచంద్రులు' సెట్లో మిత్రులతో అన్నట్టు తెలుస్తోంది

''మేడమ్'' విజయనిర్మల తన చిత్రాలలో కొత్తవారిని ప్రోత్సహించగలరని ఆశిద్దాం



'గోరంత దీపం'లో మోహన్‌బాబు, శ్రీధర్ డైరెక్టర్ 'బాపు' తో



డిసోటాను చిత్తు చేసిన ఫియట్

వినడానికి విచిత్రంగా వుందికదూ! ఇలాంటి గమ్మత్తయిన సంఘటన యిటీవల జరిగింది ''స్టంట్ మాష్టర్'' శ్రీ మాధవన్, శ్రీ రాజు బెంగుళూరులో జరిగిన భయంకర ప్రమాదాన్ని గూర్చి వివరించారు

విజయ మాధవీ పిక్చర్స్ నిర్మాత శ్రీ వడ్డె రమేష్ (శోభనాద్రిగారి తమ్ముడు) ''ఆత్మీయుడు'' చిత్ర ఒక సన్నివేశ చిత్రీకరణకుగాను, రెండు కార్లను కొన్నారు ఒకటి ఫియట్ మరొకటి డిసోటా

రెండు వేల అడుగుల కొండపైన వున్న గజిబిజి బాటలో హీరో నాగేశ్వరరావుగారు, విలన్ మోహన్‌బాబు ఢీకొనే దృశ్యాలను చిత్రీకరించడం కోసం, పైన పేర్కొన్న రెండు వాహనాలను నిర్మాత కొన్నారు

డిసోటాను ఫియట్, ఫియట్‌ను డిసోటా బలంగా గుద్దిన సన్నివేశాలలో, ఒక్క క్షణం ఎవరు అజాగ్రత్తగా వున్నా, ఎముకలు మాత్రమే మిగిలివుండేవి, అన్నారు మాధవన్ రాజుగార్లు

''మేము ఎన్నో చిత్రాలకు ఎన్నో రకాల ఫయిట్స్ తీస్తున్నాము ''ఆత్మీయుడు'' చిత్రానికి గాను కంపోజ్ చేసిన స్టయిల్ యింతకు ముందెన్నడూ తెలుగు చిత్రంలో రానిదిగా ప్రేక్షకులు అప్రిషియేట్ చేస్తారు'' అని తమ అనుభవాన్ని మాధవన్ రాజు వెల్లడించారు

''ఆత్మీయుడు'' వర్ణచిత్రంలో అన్నీ వున్నాయి పటిష్టమైన కథ, ప్రముఖ నటుల నటనా ప్రాభవం, మధుర సంగీతం, కడుపుబ్బ నవ్వించే హాస్యం, జలదరింపచేసే దృశ్యాలు, మత్తుగొలిపే నృత్యాలు అన్నీ సమపాళ్ళలో వుండడంవల్ల ''ఆత్మీయుడు'' చిత్రం, దర్శకుడు తాతినేని రామారావుగారికి, నిర్మాత శోభనాద్రి గారికి, పంపిణీదారులకు ధన ఘన విజయాన్ని ఆర్జించిపెడుతుంది



'కొండరాజు -కోయపిల్ల'లో రాజకుమారి, లక్ష్మి

ఫటాఫట్‌కు పేరుతెచ్చే చిత్రం?

దాసరిగారి ''స్వర్గం — నరకం'' చిత్రంలో ఫటాఫట్ జయలక్ష్మికి మంచి పేరొచ్చింది ఆ తర్వాత మరికొన్ని చిత్రాల్లో జయలక్ష్మి నటించడం జరిగిందికానీ ఆమెకు అంతగా అప్లాజ్ (ప్రశంస) లభించలేదు అందుకు కారణం జయలక్ష్మి కాదనే చెప్పాలి సరైన పాత్ర దొరికితే ఫటాఫట్ ఏమిటో ఋజువౌతుందన డానికి ''స్వర్గం — నరకం'' చిత్రం చాలదా! జయలక్ష్మి చక్కగా నటించే పాత్రను శ్రీ చరణ్ చిత్ర వారి ''చరిత్రహీనులు'' చిత్రంలో దర్శకుడు బాపయ్య ఇవ్వడం జరిగింది. జయలక్ష్మి నటనపట్ల పరిపూర్ణ తృప్తిని ప్రకటించారు దర్శకుడు బాపయ్య



'పంతులమ్మ'లో రంగనాథ్, దీప, బాల నటుడు

సోషల్‌గా మాట్లాడడం, సోషల్‌గా తిరగడం తప్పుకాదనే నవీన సిద్ధాంతాన్ని పాటించే మాడరన్ గర్ల్‌గా జయలక్ష్మి జోరుగా నటించిందని ''చరిత్రహీనులు'' రష్ చెబుతూంది ఫటాఫట్‌కు మళ్ళీ ఈ చిత్రం పేరు తెస్తుందనే నమ్మకం అందరికి ఏర్పడింది అక్టోబర్‌లో డబ్బింగ్, ఎడిటింగ్ తదితర కార్యక్రమాలను పూర్తిచేసి, నవంబర్ రెండోవారానికి ఫస్ట్ ప్రింట్ రెడీచేయ నిశ్చయించినట్టు నిర్మాత డి రాజశేఖరరెడ్డిగారు చెప్పారు

ముగ్గురనాథ పిల్లల్ని చేరదీసిన జట్కావాలా ముఖ్యపాత్రగా నటశేఖర సత్యనారాయణ నటించిన ఈ ప్రబోధాత్మక చిత్రంలో చంద్రమోహన్, రావుగోపాలరావు, కాంతారావు, సురేష్, ప్రభ, దీప, ఝాన్సీ, రాజేశ్వరి, మాష్టర్ రాము, బేబీ వరలక్ష్మి, బేబీ రాణి ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు విజయా విడుదలచేసే యీ చిత్రానికి పద్మావతి గంగాధరరావు, భాస్కరరావు, చక్రవర్తి, జి వి సుబ్బారావు, నరసింహారావు, బి చెంచురామయ్య, బి సుబ్బారావు వరుసగా మాటలు, కెమెరా, సంగీతం, కళ, కూర్పు, ప్రొడక్షన్ సమకూరుస్తున్నారు

"ఆశాజీవి"

సినిమా రంగంలో ప్రవేశించాలని, రంగ ప్రవేశం కాగానే చిత్ర చిత్ర ప్రవర్థమానం కావాలని ఎందరో ఔత్సాహిక కళాకారులు వువ్విళ్లూరు తుంటారు కోరికలు అందరికీ నెరవేరడం వారు చేసుకున్న అదృష్టాన్నిబట్టి జరుగుతూంది

అలాంటి అదృష్టవంతులలో రవికృష్ణ ఒకరు ఏలూరు తాలూకా, పంగిడిగూడెం గ్రామంలో డాక్టర్ యర్రంశెట్టి హనుమంతరావు, రత్నాయమ్మగార్ల కుమారుడుగా జన్మించి, రవికృష్ణగా మారిన రామకృష్ణ పదన ఏటనుంచే నాటకాలలో చిన్ని చిన్ని వేషాలు వెయ్యడం ప్రారంభించారు

స్నేహితులు, సహ కళాకారులు, బంధువులు రవికృష్ణ వెన్ను తట్టి "వెళ్లు సినిమా రంగానికి" అని ఆ వూరినుంచి వీడ్కోలు యిచ్చారు

లాల్ ప్రోత్సాహం

లక్ష్మి సిలవ్స్ కంబైన్స్ నిర్మాతలు అనురాధాదేవి కృష్ణవేణి, శ్రీనివాసరావుగార్లు మే మున్నాము అని "చక్రధారి" చిత్రంలో ఒక ముఖ్య పాత్ర నిచ్చి రవికృష్ణలోని వుత్సాహాన్ని బలపరిచారు శ్రీ విజయకుమార్ ఎప్పటికప్పుడు రవికృష్ణకు ధైర్యం చెపుతూ, భవిష్యత్తుపై ఆశ కలిగించారు

దర్శకులు శ్రీ ఎస్ డి లాల్ తను చేసె చిత్రాలలో తప్పక అవకాశం యివ్వగలనని వాగ్దానం చేసి తదనుగుణంగా నా ప్రాణంలో ప్రాణం, వై వి రావ్‌గారి చిత్రం, రామస్వామిగారి చిత్రంలో రవికి వేషాలు యిచ్చారు

ప్రముఖ పాత్ర

"సమాధి" హిందీ చిత్రం ఆధారంగా లక్ష్మి ఫిలివ్స్ కంబైన్స్ బారీగా నిర్మించిన



నటుడు రవికృష్ణ

రంగుల చిత్రంలో రవికృష్ణ ప్రాముఖ్యత గల పాత్రను పోషించారు.

ఆ పాత్రలో ఆయన ఎలా వుంటాడో... యీ ఛాయాచిత్రమే సాక్ష్యం యిస్తుంది.

ఒక నటుడికి కావలసిన అన్ని అర్హతలు రవికృష్ణలో వున్నాయిగనక... భవిష్యత్తుపై ఆశ పెంచుకోవడంలో తప్పు లేదు. ★



"ప్రయాణంలో పదనిసలు" లో జయమాలిని

వస్తోంది మరో హాస్యభరితం!

ప్రేవ్స్ కంబైన్స్ గత సంవత్సరం "సంసారంలో సరిగమలు" అనే హాస్యభరిత చిత్రాన్ని అందించింది. అది అమోఘవిజయం సాధించింది. అదే సంస్థ తమ ద్వితీయ కానుకగ "ప్రయాణంలో పదనిసలు" అనే మరో హాస్యభరితాన్ని నిర్మించింది. ఒక రైలు ప్రయాణంలో జరిగిన కొన్ని వింత సంఘటనల సారాంశమే "ప్రయాణంలో పదనిసలు."

బంధంకన్నా బాధ్యత ముఖ్యమని భావించే స్టేషన్ మాష్టర్‌గా సత్యనారాయణ, ఎప్పటికైనా అసెంబ్లీ మెంబర్ కావాలని ఆశపడే విచిత్ర వ్యక్తిగా రావుగోపాలరావు; పురోహితుడిగా నాగేష్, భాగవతార్‌గా పద్మనాభం, జయమాలిని భక్తుడిగా సారధి, ఖైదీగా ప్రభాకరరెడ్డి నటించిన యీ చిత్రంలో రామకృష్ణ. జయచిత్ర ఒక జంటగా, మాధవి, నర్సింహరాజు మరొక జంటగా కన్పిస్తారు. మిక్కిలినేని, సి. జె. శర్మ, కాకరాల, స్నేహం అప్పారావు, జయమాలిని, ఝాన్సీ, కల్పనారాయ్, విజయవాణి తదితర పాత్రలను పోషించారు.

యం. యస్. కోటారెడ్డి దర్శకత్వంలో ఒక నవ్వుల హరివిల్లుగా రూపొందిన "ప్రయాణంలో పదనిసలు" చిత్రానికి జంధ్యాల (మాటలు), పి. యస్. ప్రకాష్ (ఛాయ), శంకర్-గణేష్ (సంగీతం), భాస్కరరాజు (కళ), బాలు (కూర్పు), ప్రకాష్ (ప్రొడక్షన్) సాంకేతిక సారధ్యం వహించారు. శ్రీ యస్. బి. శంకర్రావు నిర్మించిన యీ చిత్రానికి యస్. అన్నారావు నిర్వహణ. ఈ చిత్రం నవంబర్‌లో విడుదలౌతుంది.



యుగాలెన్ని గడిచినా
చీకటి వెలుగులు
ఎన్ని వెళ్ళినా
సీత ఎప్పుడూ
రాముడిదే!
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స
అర్ధాంగి
నిర్మాత ఎ.వి.సుబ్బారావు
దర్శకత్వం: ఎ.మోహనగాంధి
సంగీతం టి.చలపతిరావు
నవయుగ
NVKR

సినిమా

రెబల్ సాధించిన విజయాలు

''హీరో ... విలన్ ... హీరో'' గా తెలుగు ప్రేక్షకులతో స్నేహం పెంచుకున్న నటుడు శ్రీ కృష్ణంరాజును ''కృషీవలుడు'' అని పేర్కొనడం అందరికీ ఆమోదయోగ్యమే అనుకుంటా.

నటుడుగా లిమిటెడ్ పాత్రలను మాత్రమే పోషించక ... వెరైటీ వేషాలను సమర్ధవంతంగా నటించి ''రెబల్‌స్టార్'' అయ్యారు, శ్రీ కృష్ణంరాజు.

గోపీకృష్ణా మూవీస్ అనెడి చిత్ర నిర్మాణ సంస్థను తన తమ్ముడు శ్రీ సూర్యనారాయణరాజు పేరిట స్థాపించి మాణిక్యాలను అందించే ప్రయత్నంలో విజయాన్ని సాధిస్తున్నారు, శ్రీ రాజు.

కృష్ణవేణి చిత్రానికి, భక్తకన్నప్ప చిత్రానికి యెంత తారతమ్యం వుందో ... ''అమరదీపం'' చిత్రంలో కృష్ణంరాజుగారు అద్భుతంగా నటించి, అందరినీ సంభ్రమింపచేశారు. కృషితో రెబల్ తనకంటూ ఒక ''లేబిల్'' సాధించడం ముదావహం.

సంవత్సరానికి రెండు చిత్రాలను ... వేర్వేరు యూనిట్లతో నిర్మించడానికి, శ్రీ కృష్ణంరాజు నిర్ణయించారు.

డిశంబర్‌లో శ్రీ బాపు దర్శకత్వంలో ఒక ఉత్తమకథా చిత్రాన్ని, మార్చిలో శ్రీ రాఘవేంద్ర రావు దర్శకత్వంలో ఒక వెరైటీ సాంఘికాన్ని నిర్మించే పథకాన్ని, ''రెబల్‌స్టార్'' నిర్ణయించారు.

రాబోయే చిత్రాలలో ''సతీసావిత్రి'' వర్ణ చిత్రం, కృష్ణంరాజుగారిని పురాణ చిత్ర నాయకుడుగా సమర్థుడు అని ప్రేక్షకులచేత అనిపిస్తుంది.

శ్రీ కృష్ణంరాజును అగ్రశ్రేణి నాయకుల్లో ముఖ్యుడుగా ప్రేక్షకులు అంగీకరించారు.

రామేశ్వరికి మంచి పేరు

అవార్డు చిత్రాల దర్శకుడు శ్రీ విశ్వనాథ్ పరిచయం చేసిన వ్యక్తులు, అతి త్వరలో రాణించడం జరుగుతున్న సత్యం. నేటి బిజీ పాటల రచయిత శ్రీ వేటూరిని, నేటి మేటి రచయిత శ్రీ జంధ్యాలను పరిచయం చేసినది విశ్వనాథ్ గారే.

యువ చిత్ర నిర్మాత శ్రీ మురారి నిర్మిస్తున్న ''సీతామహాలక్ష్మి'' చిత్రంలో, రామేశ్వరిని కథానాయికగా శ్రీ విశ్వనాథ్ పరిచయం చేస్తున్న విషయం పాఠకులకు తెలుసు.

రెండు షెడ్యూల్సు యిచ్చిన రిజల్టును బట్టి ... చిత్ర నాయిక రామేశ్వరికి మంచి పేరు వస్తుందని, రాబోయే రోజులు ఆమెకు బంగారు జీవితాన్ని యిస్తుందని, రషస్ చూచినవాళ్లు నమ్ముతున్నారు.

''సిరిసిరిమువ్వ'' చిత్ర నాయకుడికి ... ''సీతామహాలక్ష్మి'' మహామంచి పాత్రను ఇచ్చింది. చంద్రమోహన్‌కు ''గీత'' మారడం తథ్యము అని భావిస్తున్నారు.

విదేశాలలో విజయచందర్

''రౌడీరాణి'' చిత్ర నాయకుడు శ్రీ విజయచందర్ ఏమిటి? జీసస్ పాత్రను పోషించడం ఏమిటి? అని పెదవి విరిచారు, అందరూను.

కానీ రాధా చిత్రవారి ''కరుణామయుడు'' చిత్రాన్ని చూచిన ప్రతి ఒక్కరు...విజయచందర్‌ను మనసారా శ్లాఘించారు. మనవాళ్లేకాదు... విదేశీయులు కూడా ''విజయ్''ను అభినందించి ఆశీర్వదించారు.


పశ్చిమ జర్మనీ నగరంలో జరుగనున్న ఇంటర్నేషనల్ ఆడియో విజువల్ ఎక్స్‌పోర్ట్ ఫెస్టివల్‌కు ''కరుణామయుడు'' చిత్రంలోని కొన్ని ముఖ్య సన్నివేశాలను పంపడం జరిగింది.

విజయచందర్ సాహసంతో నిర్మించ ప్రారంభించిన ''కరుణామయుడు'' ఆ ఏసు కృపా కటాక్ష వీక్షణాలతో విదేశాలలో కూడా విజయ విహారం చేసే రోజు ఆసన్నమైంది.

ప్రత్యగాత్మ చిత్రాలు

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ శ్రీ నాగేశ్వరరావుతో నిర్మించే వర్ణ చిత్రానికి,

శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు సలహా సహకారాలతో శ్రీ కొసరాజు భానుప్రసాద్ నిర్మిస్తున్న చిత్రానికి ప్రత్యగాత్మ దర్శకులుగా ఎంపిక అయ్యారు.



'ఆత్మీయుడు' లో

అంజలీ పిక్చర్స్ నిర్మించిన ''కన్నవారిల్లు'' చిత్రం ప్రత్యగాత్మగారికి, ''భార్యా భర్తలు... కులగోత్రాలు... మంచి మనిషి'' చిత్రాలు తెచ్చిపెట్టిన ఖ్యాతిని యివ్వగలదని, మహిళా లోకం ఏకగ్రీవంగా ''కన్నవారిల్లు'' చిత్రాన్ని మెచ్చగలరని తెలుస్తూంది.

పై వారం దీపావళి సంచిక

వెల : 80 పైసలు

★ విజయకృష్ణ మూవీస్ నిర్మించనున్న రంగుల చిత్రానికి కృష్ణ అంగీకారాన్ని తెలిపినట్టు వార్త. (సి. వి. రమణయ్య నిర్మాత.)

★ సురేఖ ఆర్ట్ పిక్చర్స్ వారి ''తుఫాన్ మెయిల్'' వర్ణ చిత్రంలో మంజుల నాయికగా, విజయలలిత ప్రతినాయికగా నటిస్తున్నారు. కె. ఎస్. రెడ్డి దర్శకుడు.


...... టూకీగా టాకీ ......

★ నవత ఆర్ట్స్ వారి ''పంతులమ్మ'' ఊటీలో పక్షంరోజులు విహారం చేసొచ్చింది. సింగీతం శ్రీనివాసరావు దర్శకుడు.

★ రవిరాజ్ పిక్చర్స్ (కేశన జయరావ్) నిర్మించనున్న కొత్త చిత్రంలో అగ్రనటి ముఖ్య నటిగా వుండగలదని తెలిసింది. ఆయనే దర్శకత్వం నిర్వహించగలరట:

★ అజయ్ ఆర్ట్సుకు (జైహింద్ సత్యం) శ్రీ అక్కినేని డిశంబర్ నుంచి కాల్ షీట్లు యిచ్చినట్టు వార్త. తాతినేని రామారావు దర్శకుడు.

—శ్రీనివాస్ ★



మీరు చీరలోని అందాన్ని మరింత చూపలేరని ఎవరంటారు?


మీకూ మాకూ గల అనంతమైన వైవిధ్యంలో మీరు వారికి అందించవలసినదెంతో వుంది. మేం నమ్మకంగా చెబుతున్నాం. మీరు ఊహించే శ్రీమూర్తి అయేందుకు వీలుగా బోంబే డైయింగ్ వారి 100% పోలియెస్టర్ మరియు నూలు చీరలు రంగుల్ని, డిజైన్లని, నేతలనుకలిగి వున్నాయి.






100%
పోలియెస్టర్
చీరలు

బోంబే








డైయింగ్

పోలియెస్టర్
జార్జెట్
చీరలు
ప్రవేశపెడుతున్నారు

BD-2548



వీరి కుటుంబము ఉత్సాహపూరితమైనది
ఎందుకంటే వీరి జీవితాన్ని ఆనందభరితంగా చేసేది...

వింకోల-12

విటమిన్ బి-12 కల ఐరన్ టానిక్
శక్తితో ఆరోగ్యంగా వుండుటకు

ఆరోగ్యాన్ని చేకూర్చుతుంది. జీవితంలో ఆనందాన్ని అధికం చేస్తుంది
ప్రతి దినము వింకోల-12 తీసుకోండి.

వింకోల-12 మీ శరీర శక్తిని రెట్టింపు చేస్తుంది. ఎందుకంటే,
దీనిలో ఆరోగ్యాన్ని అధికంచేసే ధాతువులు వున్నవి. ఐరన్ మరియు బి-12
సంతులిత ప్రమాణములోను, మరియు గ్లిసరోఫాస్ఫేట్లు గలవు.
వింకోల-12 యొక్క ప్రతి బిందువు శక్తిసాగరము.



ఇందువలన, మీరూ అమోల్ పాలేకర్ యొక్క కుటుంబము
లాగ మీ కుటుంబమునకూ వింకోల-12 ఇవ్వండి శక్తి
మరియు ఆరోగ్యాన్ని అధికం చేసుకోండి.

Standard

స్టాండర్డ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్

Shilpi-SPL-1a/77 tel

సీరియల్

రాగబంధం

యార్లగడ్డ సరోజినీదేవి

(గత సంచిక తరువాయి)

ఆ రాత్రి రామనాథంగాని పార్వతమ్మగాని సరిగ్గా భోంచెయ్యలేదు ఏదో తిన్నాం అనిపించుకునేందుకు ఎంగిలి పడి లేచారు ఆఫీసు నుంచి వచ్చిన భాస్కర్ తమ్ముడు గదిలోకి వెళ్లి పరామర్శించి వచ్చాడు సుందరి కూడా భర్త వెళ్లివచ్చిన తరువాత వెళ్లి మరిదిని పలుకరించి రెండు మాగజైన్సు తెచ్చుకుంది వస్తూ!

హార్లిక్సు కలిపి తీసుకెళ్లింది అంతకుముందు తెచ్చిన మంచినీళ్ల గ్లాసు అలాగే వున్నది దాహమని తెప్పించుకుని అలాగే వదిలేయటంలో శ్రీనివాస్ మనస్తత్వం అర్థంకాలేదు మంచంమీద పడుకుని సీలింగ్ ఫాన్‌నే తదేక దీక్షగా చూస్తున్న శ్రీనివాస్ అడుగుల చప్పుడు వినిపించికూడా తన చూపులను మరలించలేదు

"హార్లిక్స్ తెచ్చాను చినబావా!" అంది విజయ

"ఉఁ . అక్కడపెట్టి వెళ్లు!"

"ఉహుం పెట్టను! త్రాగకుండా అలాగే వుంచేస్తావు! త్రాగించిగాని వెళ్లదలుచుకోలేదు!"

"ముందు నా గదిలోంచి వెళ్తావాలేదా?" విసురుగా లేచి కూర్చున్నాడు

అయినా విజయ చలించలేదు గ్లాసు పట్టుకుని అలాగే నిలబడివుంది అంతకంతకూ శ్రీనివాస్ కోపం అధికమయిపోతున్నది త్రాగమని నోటికి గ్లాసు అందించింది విజయ

"నీకెంత పొగరు? పొమ్మంటే పోవేమిటి?"

పెదాల దగ్గిర పెట్టిన గ్లాసుని ఒక్కత్రోపు త్రోశాడు క్రిందపడిన గ్లాసు భళ్లుమంటూ పగలటం, హార్లిక్స్ గదంతా చిమ్మబడటం ఒకేసారి జరిగాయి ఈ హఠాత్పరిణామానికి నివ్వెరబోయింది విజయ! ఇంకేమీ మాట్లాడకుండా క్రిందకి దిగివచ్చి గది శుభ్రంచేసి రమ్మనమని పనివాడిని మేడమీదకి పంపి తిరిగి మరో గ్లాసులో హార్లిక్స్ కలిపి గాజుగ్లాసులో మంచి స్టీలు గ్లాసులోకి తిప్పిపోసుకున్నది

"ఇంకా ఏం చేస్తున్నావు విజయా?" పార్వతమ్మ ప్రశ్నించింది కిచెన్‌లో లైటు వెలుగుతుంటం చూసి

"చినబావకి హార్లిక్స్ కలుపుతున్నాను అత్తయ్యా!"

"ఇంతకుముందు తీసుకువెళ్లావనుకుంటాను?"

"చల్లటి మంచినీళ్లు కావాలంటే ఫ్రిజ్‌లోవి తీసుకువెళ్తున్నాను హార్లిక్సుకూడా యిచ్చేస్తే నా పని అయిపోతుంది!"

"నాకు నిద్ర వస్తున్నదిగాని శ్రీనుకి హార్లిక్సు యిచ్చి తలుపులన్నీ మరోసారి చూసుకునివచ్చి పడుకోమ్మా!"

"అలాగే అత్తయ్యా!"

హార్లిక్సు గ్లాసు తీసుకుని తిరిగి మేడమీదకి వెళ్లింది శ్రీనివాస్ పడకకుర్చీలో పడుకుని పదే పదే రక్తపుమరకలు అయిన తన బట్టలవంక చూసుకుంటున్నాడు మూర్ఛపోనాంటే కుడిచేతికి కట్టు గాయాలు విపరీతంగా బాధపెడుతున్నవి శ్రీనివాస్ అలా బట్టలవంక చూసుకుంటుంటే విజయకి జాలి కలిగింది క్రిందకి దిగివచ్చి తోటలోకి వెళ్లి నాయర్‌ని మేడమీదకి పంపించింది

గదిలో పార్వతమ్మగాని రామనాథంగాని ఒకరినొకరు పలుకరించుకోలేదు ఆ యిద్దరి మనసుల్లోనూ కలజడిగా వున్నది అలాగని ఎవరూ పైకి తేలలేకపోతున్నారు తేలినా ఒకరినొకరు నిమర్శించుకోవటం! స్పర్ధలు పెరగటం! శ్రీనివాస్ యెప్పటికి మారుతాడు? అన్నదే రామనాథం బాధ

శ్రీనివాస్‌కి నిద్రపట్టేందుకు టాబ్‌లెట్ వేసి తిరిగి అతను మంచంమీద పడుకున్న తరువాత లైటు తీసేసి బెడ్‌లైట్ వేసి క్రిందకి దిగివచ్చింది విజయ పడుకోబోయేసరికి పదకొండు దాటింది విజయకి

అవినీతిని, అక్రమాలను సహించలేని శ్రీనివాస్ తనకంటే అధికృతగా మాట్లాడేవారంటే, తన మాటకి విలువ యివ్వటం జరగలేదన్నప్పుడు శ్రీనివాస్ యెంత రౌద్రాకారుడు అవుతాడో అర్థం అయింది విజయకి

అశేష విద్యార్థుల ముందు ఆర్ టి సి కండక్టర్ల అవినీతిని, దౌర్జన్యాన్ని - తీవ్రంగా విమర్శించుతూ సింహగర్జన చేస్తున్న భారీవిగ్రహం విజయ కనులముందు నిలిచి పెదవులపై చిన్న దరహాసరేఖలు వెల్లివిరిశాయి

రామనాథం నిద్రపోయిన తరువాత పార్వతమ్మ నెమ్మదిగా లేచి మేడమీదకి వెళ్లి చూసుకున్నది కావాలనే శ్రీనివాస్ తల్లి రావటం పసిగట్టి గట్టిగా కళ్లు మూసుకున్నాడు మెలకువవుంటే తల్లి అడిగే యక్షప్రశ్నలకి జవాబు చెప్పలేక!

తిరిగి క్రిందకు వచ్చేసిన పార్వతమ్మకి మనసు నిప్పలేదు తిరిగి మేడమీదకి వెళ్లి శ్రీనివాస్ పడుకున్న తీరు చూసి ఎంతగానో బాధపడింది దగ్గిరకు వెళ్లి ఆప్యాయంగా తలను అంటీఅంటనట్లుగా నిమిరి వచ్చేసింది

శ్రీనివాస్‌ని పలుకరించనైనాలేదు రామనాథం అసలు గాయాలు ఎక్కడ? యెలా తగిలాయో? చూడాలనీ అనిపించలేదు శ్రీనివాస్ చేష్టలు రాను రాను రామనాథానికి అసహ్యం కలిగించసాగాయి తనిలాగే మాట్లాడకుండావుంటే కొంచెమయినా పునరాలోచన చేసుకుంటాడేమోనని ఆయన ఆశ!

9

ఆఫీసు విషయాలు భాస్కర్‌తో మాట్లాడి, ముఖ్యమయిన ఫైల్సు మరొకసారి చూసుకుని రంచనుగా తొమ్మిదిగంటలకంతా కారులో ఆఫీసుకి వెళ్లిపోయాడు రామనాథం

మేడమీద బాల్కనీలో ఎడకకుర్చీలో పడుకుని చివరి దమ్ములాగి యాష్‌ట్రేలో సిగరెట్టును నలిపివేసి మెడ సారించి బైటికి చూశాడు శ్రీనివాస్ అప్పటికే రామనాథం కారు గేటు దాటింది

తనకిన్ని గాయాలయి బాధపడుతుంటే తనకేమీ పట్టనట్టు వెళ్లిపోతున్న తండ్రిమీద పట్టరానికోపం వచ్చింది అలా నారంరోజుల నుంచీ అదే బైటికి బాల్కనీలో పడకకుర్చీలో

జరిగిన కథ - 7 **ముప్పయ్యేళ్లతర్వాత** పుట్టింటి కెళ్లిన పార్వతమ్మ, వదిన జానకి చనిపోవటంతో చిన్ననాడే తండ్రిని, ఇప్పుడు తల్లిని కోల్పోయిన విజయని తనతో తీసుకువస్తుంది తన ఈ ఉన్నత స్థితికి కారణం భార్య పార్వతమ్మేనని రామనాథం నమ్మకం పార్వతమ్మ పెద్దకొడుకు భాస్కరం అతని భార్య సుందరి సుందరికి పల్లెరితో కలసిమెలసి తిరగటం గిట్టదు చిన్నకొడుకు శ్రీనివాస్‌కి దుడుకుతనం ఎక్కువ పాతికేళ్ల క్రితం పరంధామయ్యగారి కొడుకుల జగన్నాథం, గోపాలంల భార్యలు సుభద్ర, జానకిలు కాపురానికి వెళ్లకుండానే వైధవ్యం పొందిన ఆడబిడ్డ పార్వతికి వివాహం చేయటానికి మామగారి అనుమతి తీసుకుంటుంది జానకి సుబ్బయ్య మాష్టారి శిష్యుడు రామనాథంతో పార్వతి వివాహం జరిపిస్తుంది జానకి ఇద్దరు మగపిల్లల తల్లవుతుంది పార్వతి పార్వతి జీవితం చక్కబడిందనే తృప్తితో కళ్లు మూస్తాడు పరంధామయ్య ... విజయ బి. ఏ లో చేరుతుంది చదువుమీద శ్రద్ధలేక దురలవాట్లకు లోనైన శ్రీనివాస్ దుడుకు స్వభావాన్ని చూసి బాధపడుతుంది విజయ



పడుకుని కారు వెళ్తున్న శబ్దం వినటం శ్రీనివాస్‌కి అలవాటయిపోయింది

కొడుకన్న అభిమానం వుండే తండ్రిఅయితే తననిన్ని రోజులనుంచీ పలుకరించకుండా వుంటాడా? అలా తండ్రిని గురించి ఆలోచించుటుంటే బాధా, కోపం, అంతులేని ద్వేషం పరవళ్లు తొక్కుతున్నది ఏమీ చెయ్యలేని అశక్తత!

ఎప్పటిలాగా కాలేజీకి వెళ్దామనుకుని తయారయిన విజయ విద్యార్థులకు ఆర్ టి సి వాళ్లకి రాజీ కుదిరిందో? లేదో? తీరా వెళ్తే తిరిగిరావటానికి నిన్నటిలాగానే యిబ్బందిపడవలసి వస్తుందని విరమించుకుంది నోట్సు చదువుదామని కుర్చీలో కూర్చున్నదల్లా శ్రీనివాస్ ఏం చేస్తున్నాడో? చూసేందుకు మేడమీదకి వెళ్లింది

అసహనంతో ఫీలవుతున్న శ్రీనివాస్ విజయను చూడగానే మరింత అసహనంతో కుర్చీ వెనక్కివాలి కళ్లు మూసుకున్నాడు నాయర్ హార్లిక్సు, బ్రెడ్, మంచినీళ్లు తీసుకువచ్చి పెట్టినవి పెట్టినట్టే వున్నవి ట్రేలో వున్నవాటిని చూసి ఆశ్చర్యపోయింది విజయ

"ఏమీ తీసుకోకుండా వుంటే యెలా శ్రీనివాస్?" దగ్గరకెళ్లి అడిగింది

"ఏం? ఏమవుతుందేమిటి?" విసుగ్గా జవాబిచ్చాడు

"ఆ ప్రశ్న నీకు నువ్వే వేసుకుంటే సరిపోతుంది!"

"ఊఁ" అంటూ కళ్లు తెరిచి విజయవంక ఓ క్షణం చూసి తిరిగి కళ్లు మూసుకున్నాడు

"ముందు బ్రెడ్ తిని హార్లిక్సు త్రాగు! తరువాత మాట్లాడుకుందాం!"

ప్లేటుని అతని చేతిలో బలవంతంగా పెట్టింది తండ్రిమీద కోపంతో ఆకలిని గుర్తించలేదు శ్రీనివాస్ బలవంతం చెయ్యటంతో ఆకలి విజృంభించింది గబగబా తిని హార్లిక్సు త్రాగి సేదతీరినట్లుగా కుర్చీ వెనక్కి వాలాడు

ఇంతలో అతని మిత్రబృందం బిలబిలమంటూ పైకి రావటంతో విజయ చాటుకి తప్పుకునే అవకాశం లేకపోయింది వారందరినీ గదిలోకి తీసుకెళ్లి కుర్చీల్లో కూర్చోపెట్టాడు శ్రీనివాస్

"ఎవర్రా? ఆ అమ్మాయి?" ఒకతను ప్రశ్నించాడు శ్రీనివాస్‌ని

"మా మేనమామ కూతురు!"

"చేసుకుంటావేమిట్రా?" మరొకతని ప్రశ్న!

"ఛా! ఆ నల్లకోతినా? ఏదో చాకిరీ చేస్తోంది చేయించుకుంటున్నాను అది అంతవరకే!"

విజయ మనసు చివుక్కుమన్నది శ్రీనివాస్ దృష్టిలో తనకున్న విలువ అంతేనా? అయితే అత్తయ్య అతన్ని సంప్రదించకుండానే తనకి మాట యిచ్చిందా?

"అదేమిట్రా? బంగారంలాంటి పిల్లను పట్టుకుని నల్లకోతి అంటున్నావ్? మనలో సాధారణంగా బంధుత్వాలను పోనివ్వరురా?" అన్నాడు క్లాసుమేటు

"ఏం? బంధువుల్లో పిల్లతప్ప మరొకరు పిల్లని ఇవ్వరట్రా? నాకా ఉద్దేశ్యం లేదు! ఎందుకంటావా? ఆ పిల్ల అనాధ!" అన్నాడు శ్రీనివాస్

"అనాధ అయితే మనిషి కాదట్రా?"

"వాడి దృష్టిలో కాదులేరా? మేరీ! రాణీ, నజీనా ముందు ఈ అమ్మాయి ఎందుకూ కొరకాదని వీడి ఉద్దేశ్యం!"


విజయ వాళ్ల కామెంట్సుని వినలేక క్రిందకి వెళ్లిపోయింది శ్రీనివాస్ ఏమన్నాడో? ఏమోగాని గొల్లుమన్న నవ్వులు వినిపించి వెనుతిరిగి చూసింది మరలా అంతలోనే నవ్వులు చల్లబడ్డాయి కిచెన్‌లోకి వెళ్లి అందరికీ నాయర్‌తో కాఫీ పంపించింది విజయ ఆమె మనసు అదోలా వున్నది అలా రెండురోజులు ముభావంగా వున్నది భాస్కర్ పలుకరించినా ముక్తసరిగా జవాబు చెప్పి తప్పించుకుంది శ్రీనివాస్ గదిలోకి వెళ్లటంగాని అతని కేమి కావాలో అడిగి చూడటంగాని చెయ్యటంలేదు విజయ అన్నీ నాయర్ తీసుకొచ్చి టీపాయ్‌మీద వుంచి వెళ్లిపోతాడుగాని, తినమనిగాని, బ్రతిమాలి తినిపించటంగాని చెయ్యడు గదిలో పెట్టి వెళ్లటం వరకే తన బాధ్యతగా భావిస్తాడే తప్ప కావాలని చేసే పనిగా వుండదు పనివాళ్లకి ఎందుకు వుంటుంది?

రామనాధం ఆఫీసుకి వెళ్లిపోయిన తరువాత పార్వతమ్మ కొడుకు గదిలోకి వస్తుంది ఎన్నోవిధాల కొడుక్కి నచ్చచెప్తుంది తినకుండావుంటే త్వరగా కోలుకోవని మందలించుతుంది రెండుపూటలా డాక్టర్ వచ్చి చూసి అవసరమయిన మందులు వాడమని సూచించి వెళ్లిపోతాడు నవల్సు ఏమీ లేకపోతే సుందరికి పిచ్చిగా వుంటుంది కాలక్షేపానికి బరాజీలు కొనుక్కుని నములుతారు సుందరి కూడా అంతే! కొత్త నవలగాని, పత్రిక గాని చదవందే ఆమెకు పొద్దుపోదు! ఏమీలేని రోజున పాతవి తిరగవేస్తుంది అదీ ఇష్టంలేకపోతే ఏ లైబ్రరీ నుంచయినా శ్రీనివాస్ తెచ్చి ఇచ్చేవాడు ఇప్పుడతను కాలేజీకి వెళ్లకపోవటంలో పుస్తకాల






పంటినొప్పివల్ల కలిగేది కేవలం బాధ మాత్రమే కాదు. దంతక్షయానికి అది సంకేతం కూడా. అశ్రద్ధ చేస్తే దంతక్షయం మరింతగా జరిగి పిప్పి పళ్ళు అయిపోతాయి



నోటిలో ఊరే ఆమ్లాలు పళ్లలోకి చొచ్చుకుపోయి దంతక్షయాన్ని కలిగించకుండా మామూలు టూత్ పేస్టులు ఆపలేవు.



సిగ్నల్ 2లో అత్యంత ప్రభావంగల ఫ్లోరైడ్ ఫార్ములా ఉంది. ఇది నోటిలోని ఆమ్లాలు పళ్లలోకి చొచ్చుకుపోయి దంతక్షయం కలిగించకుండా అరికడుతుంది.

పిప్పి పళ్లను నిరోధించే టూత్ పేస్ట్.

పరిస్థితి విషమించక ముందే మీ కుటుంబంలో వారంతా వాడండి సిగ్నల్ 2—దంతక్షయాన్ని నిరోధించడంలో నిరూపించబడిన టూత్ పేస్ట్. దీనిలోని ప్రత్యేకమైన ఫ్లోరైడ్ ఫార్ములా పళ్లతో కలిసి వాటిని గట్టిపరుస్తుంది, పళ్లకు హాని కలిగించే నోటి ఆమ్లాలను నిరోధించేందుకు మరింత శక్తి నిస్తుంది—పిప్పి పళ్ళు కాకుండా కాపాడుతుంది. దంతక్షయాన్ని అరికట్టడంలో దీనికి మించిన టూత్ పేస్ట్ లేదు. మేం చెప్పిందే మీరు నమ్మక్కర్లేదు, మీ దంత వైద్యుని కూడా అడగండి.

సిగ్నల్ 2 ఫ్లోరైడ్‌తో

కుటుంబంలో వారికి పిప్పి పళ్లు రాకుండా నిరోధిస్తుంది.



హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-SG 2-1-223 TL

తెచ్చేవాళ్ళు లేక గిలగిలలాడిపోతున్నది. మరిది దగ్గిర డిటెక్టివ్లు; సెక్సు బుక్సు తప్ప వేరేవి కాలక్షేపానికి డిటెక్టివ్; సెక్సు బుక్సే చదవ నారంభించింది. శ్రీనివాస్ గదిలోకి వెళ్ళేది కేవలం పుస్తకాలకోసమే! అలా వెళ్ళినప్పుడు మరిదిని పలుకరించివస్తుందే తప్ప కావాలని మనస్ఫూర్తిగా చేసి ఎరుగదు. ఇంతమంది వస్తూ; వెళ్తూవున్నా శ్రీనివాస్కి విజయ రాకపోవటం; కనీసం కంటికయినా కనిపించకపోవటం శ్రీనివాస్లో అసంతృప్తి కలిగించింది. తినమని చెప్పేవాళ్ళేగాని కోప్పడి బలవంతంగా తనకు పెట్టేవాళ్ళే లేరు విజయలాగా! రోజులు గడిచినకొలది శ్రీనివాస్కి బాధ అధికమయినది.

విజయ కాలేజీకి వెళ్తున్నది వస్తున్నదేగాని మనసంతా శ్రీనివాస్ మీదనే వున్నది. అతని కిప్పుడు యెలా వున్నదో? చూడాలనిపించికూడా ఆ కోరికను బలవంతంగా అణుచుకున్నది. అతనిలో కోపమే చూస్తున్నారుగాని మనసు చాలా మంచిదని విజయకి ఒకటి రెండు విషయాలలో అర్థం అయింది. అయినా శ్రీనివాస్ స్నేహితులతో అన్న మాటలు ములుకుల్లాగా ఆమెను బాధించసాగింది. మేడమీదకి వెళ్ళి శ్రీనివాస్ని చూడాలనుకునేది అప్పుడప్పుడూను. అభిమానం అందుకు వప్పుకోలేదు.

ఆరోజు ఆదివారం కావటంవల్ల విజయ హాల్లో కూర్చుని పేపర్ చూసుకుంటుండగా ఫోన్ మ్రోగింది. లేచి వెళ్ళి రిసీవర్ తీసుకున్నది. అవతల మాట్లాడేది శ్రీనివాస్ స్నేహితుడవి ఒక్కనిముషం లైన్లో వుండమని చెప్పి మేడమీదకి వెళ్ళి శ్రీనివాస్ గది ఇవతలే నిలబడి ఫోన్ సంగతి చెప్పింది.

''నేనిప్పుడు క్రిందకి దిగిరాలేను విజయా! తరువాత మాట్లాడతానని చెప్పవూ? ప్లీజ్!''

విజయ మారు మాట్లాడకుండా క్రిందకి వెళ్ళిపోయింది. ఆరోజు శ్రీనివాస్కి బాగా అలసటగా వున్నది. అంతకంటే మనసు అల్లకల్లోలంగా వున్నది. నందరూపాయలు ఇస్తానని నజీనాకు చెప్పి రెండువారాలయింది. తనకీ గాయాలవల్ల బైటికి వెళ్ళేందుకు వీలులేకపోయింది. ఇంటికే వస్తే తండ్రి తనను బ్రతకనివ్వడన్న భయం; ఏ కాస్త అలికిడిఅయినా నజీనా వస్తున్నదనే భయం; అలా ఆరోజంతా గడపటంతో; వంటరిగా గదిలో కూర్చోవటం మరింత విసుగ్గా వున్నది.

విజయ తిరిగి మేడమీదకి వచ్చింది. ''రెండురోజుల తరువాత ఫోన్ చేస్తానని చెప్పాడని'' గది గుమ్మం ఇవతలే నిలబడి చెప్పింది.

''లోపలికిరా విజయా!'' అన్నాడు శ్రీనివాస్.

విజయ తలెత్తి చూసేసరికి ఎదురుగా గోడమీద అర్ధనగ్నంలో వున్న స్త్రీ పురుష కేలెండర్ని చూసేసరికి మతిపోయింది. గట్టిగా రెండు చేతులతో కళ్ళు మూసుకుంది.

''ఏమయింది విజయా?'' కంగారుగా దగ్గిరకు వచ్చి అడిగాడు.

''నీదన్న వస్తువుమీద నీకున్న శ్రద్ధ మరొకరికి వుండదు విజయా! మీయిద్దరూ ఒకింటివాళ్ళు కావాలంటే వాడి బాగోగులన్నీ నువ్వే ఓ కంట కనిపెడుతూవుండాలి! ఈ యింటిలో తరువాత స్థానం నీదేనమ్మా!'' అన్న మేనత్త మాటలు గుర్తుకువచ్చాయి.

అత్తయ్య చెప్పిందే నిజం! శ్రీనివాస్ ఏదో అన్నాడని యెందుకు బాధపడాలి? మార్చుకో గలిగితే యెంతో మంచిది అనుకుంది.

''ఏమయింది విజయా?'' మరలా అడిగాడు శ్రీనివాస్ కళ్ళమీద వుంచుకున్న చేతులను తీస్తూ.

''నేనీ గదిలోకి రావాలంటే యిలాంటి అసభ్యతను తెచ్చేవి ఏమీ వుండటానికి వీలులేదు!'' అంది గోడలమీద కాలెండర్లను చూపిస్తూ.

''ఓ! అవా? ఈ వయస్సులో అలాంటి వాటిని చూసుకునైనా ఎంజాయ్ చెయ్యాలని!''

''ఛీ! ఛీ! సభ్యత మర్చి మాట్లాడుతున్నావు శ్రీనివాస్!'' అంతలోనే కోపం కట్టలు తెంచుకున్నది విజయకి.

''సభ్యత అయినదేదో చెప్పగలవా విజయా? ఈ యింటిలో ఏ విషయానికీ నాకు తిరుగులేదు. నన్నేదో ఉద్ధరించాలనిమాత్రం అనుకోకు! అది నీకే మోసం తెస్తుంది...''

శ్రీనివాస్ గర్వంగా హుందాగా అంటుంటే విజయకి మరింత కోపం వచ్చింది. లోపలికి వెళ్ళకుండానే తిరిగి మెట్లవైపుకి వచ్చింది. విజయకి కోపం వచ్చిందని గ్రహించాడు.

''వెళ్ళిపోతున్నావా విజయా?'' అనడిగాడు రాని నవ్వుని బలవంతంగా పెదాలమీద ప్రదర్శించుతూ.

''చెప్పానుగా? నేనీ గదిలోకి రావాలంటే ముందు ఈ చెత్తను తొలగించాలి!''

''వీలులేదు! ఇవన్నీ యిలాగే వుండాలి! ఇవి నా ఆరాధ్యదైవాలు! నువ్వీ గదిలోకి రాకపోయినా ఫరవాలేదు!''

''ఫరవాలేదనుకునేవాడివి రమ్మనమని పదిసార్లు అడగటం దేనికి?''

శ్రీనివాస్ ముఖం అరుణిమ దాల్చటంతో జవాబుకయినా యెదురుచూడకుండా క్రిందకి వెళ్ళిపోయింది విజయ.

''ఎంత పొగరు? తనను శాసించే అధికారం విజయ కెందుకు వుండాలి? ఎందుకు వుండాలి? అమ్మ యిచ్చిన చనువయితే మాత్రం వినవలసిన అవుసరం నాకేమిటి?''

కారిడార్లో పచార్లుచేస్తూ ఆలోచించసాగాడు. ఎంత ఆలోచించినా విజయ మాటప్రకారం గోడలకున్న కాలెండర్లను తొలగించాలనిపించలేదు శ్రీనివాస్కి.

10

శ్రీనివాస్ గాయాలు తగ్గి తిరుగసాగాడు. నాలుగురోజుల నుంచి ఇంట్లోనే క్రిందా, మేడమీదా తిరగసాగాడు. తను చెప్పేవరకూ బైటికి వెళ్ళేందుకు వీలులేదన్నాడు డాక్టర్. అది మరీ యిబ్బందిగా వున్నది.

కాలిగా కూర్చుంటే శ్రీనివాస్ మనసంతా మేరీ; నజీనా మీదకి మరలుతున్నది. తనింతకాలం నుంచి కనిపించకపోవటంవల్ల నేరుగా ఇంటికివస్తే తనింటిలోని వాళ్ళకు ఏం జవాబు చెప్పుకోగలడు? ఇదే బాధ అతన్ని పీడించసాగింది.

''మీకు ఫోను వచ్చింది బాబూ!''

నాయర్ పైమెట్టు మీదనే నిలబడి శ్రీనివాస్కి చెప్పి వెనుతిరిగాడు.

ఫోన్ అనగానే ఒక్క ఉదుటున మెట్లన్నీ దిగి హాలులోకి వచ్చి రిసీవర్ తీసుకున్నాడు.

''హలో! నేను శ్రీనివాస్ని మాట్లాడేది?'' బిగ్గరగా అన్నాడు.

శ్రీనివాస్ అలా బిగ్గరగా అనటంతో గదిలో వున్న విజయ విసుగ్గా కనుబొమ్మలు చిట్లించింది.

''ఓ! నువ్వా విశ్వం? ఆఁ... అవునూ? మీరెంతమాత్రం వెనుకంజ వేయవద్దు. కండక్టర్ అపాలజీ చెప్పేవరకూ ఈ సమ్మె కొనసాగించాల్సిందే? మనలను అవమానకరంగా మాట్లాడిన ఆ కండక్టర్ వ్రాతపూర్వకంగా చెప్పేవరకూ మన ఉద్యమాన్ని విరమించవద్దు! అవసరం అయితే తీవ్రతరం చేయండి. నేనింకా వారంరోజుల వరకూ ఇంట్లో నుంచి కదలటానికి వీలులేదన్నాడు డాక్టర్ ధైర్యంగా ముందుకు నడిచి మన మార్గాన్ని నిరోధించేవారినందరినీ ఎదుర్కోనండి. అవసరమయితే ఏమి చెయ్యటానికయినా వెనుకాడవద్దు!''

ఫోన్ కట్ అవటం ఆ వెంటనే రిసీవర్ బలంగా గుంజినట్లుయి అంతవరకూ ఆవేశంతో మాట్లాడుతున్న శ్రీనివాస్ ఆగి రిసీవర్ వంక చూశాడు. విజయ హస్తం రిసీవర్ని గట్టిగా పట్టుకుని వున్నది.

''వదులు విజయా?'' కర్కశంగా పలికింది శ్రీనివాస్ కంఠం.

''వదలను చినబావా! ఆవేశాలతో ఏ సమస్యా పరిష్కార మార్గాన్ని సూచించలేదు. దౌర్జన్యచర్యలకు పాల్పడి మన అస్త్రాలను మనమే ధ్వంసం చేసుకోవటంలాగా వుంటుంది. మనిషిగా మనగలగాలంటే ఇలాంటివాటికి దూరంగా వుండటం మంచిది!''

''నీ నీతులు ఆలకించి ఆచరించగలిగే మనసు నాకు లేదు. నా విషయంలో నీవు జోక్యం చేసుకుంటే మర్యాదగా వుండదు!'' ఎర్రవారిన కళ్ళతో విజయను తినేసేలా చూస్తూ అన్నాడు.

వీళ్ళిద్దరి మాటలూ విని ఏమిటని కంగారుగా వచ్చిన పార్వతమ్మ వాళ్ళిద్దరినీ ఆ స్థితిలో చూసి ఘర్షణలాంటిది జరుగుతున్నదని గ్రహించింది. తల్లిని చూసిన శ్రీనివాస్ మరింత రెచ్చిపోయాడు.

''చూడమ్మా విజయ నా స్నేహితులతో మాట్లాడుతుంటే ఫోన్ కట్చేసి రిసీవర్ లాక్కుంటున్నది?''

''అదికాదు అత్తయ్యా! శ్రీనివాస్ చెప్పేదంతా అబద్ధం. సమ్మెను యింకా ఉధృతం చేయమని తన స్నేహితులకు సలహా యిస్తున్నాడు. సమ్మెలవల్ల; అరాచకాలవల్ల మనం ఎంతో నష్టపోతున్నాం. వారం రోజులనుంచి కాలేజీ లేకపోతే మనమెంత మూర్ఖులమో అర్థం అవుతోంది. మన ఇంటికి మనమే నిప్పు పెట్టుకున్నట్లే అవుతున్నది. అసలు బావలాంటి


సింథాల్
దుర్గంధాన్ని నిర్మూలించి తాజాదనం గల్గించే సబ్బు.
CINTHOL
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
CINTHOL
చమట వలన గలిగే శరీర
దుర్గంధాన్నుండి శక్తివంతంగా
కాపాడుతోంది.
ఏ సబ్బు పూర్తిగా వుంచనంత
తాజాగా మిమ్ములను
వుంచుతుంది.
సౌందర్య రక్షణకై చర్మ రోగ
నిపుణులచే సిఫారసు చేయబడింది.

హార్లిక్స్




ఆరోజుకు ఆరోజు రోగనివారణ శక్తిని పెంచి ఆరోగ్యాన్ని కాపాడే పౌష్టికాహారం.

హార్లిక్స్ నిత్యం సేవించినట్టయితే, మీ కుటుంబానికి రోగాలు రాకుండాతట్టుకునే శక్తి పెరుగుతుంది వారికి సంపూర్ణ-మయిన ఆరోగ్యం చేకురుతుంది ఆరోగ్యం మహాభాగ్యం

హార్లిక్స్, ప్రపంచం అంతటా డాక్టర్‌లు సిఫార్సు చేసేది ఇది ఒక్కటే. మీకు అత్యధికంగా పుష్టి ఇచ్చేది ఇది ఒక్కటే ఎందుచేతనంటే ఇందులోను సంపన్నమయిన స్వచ్ఛమయిన పదార్థలు; అపూర్వమయిన హార్లిక్స్ పద్ధతి ప్రకారం సమ్మిళితమితాయి దీనివల్ల ఏటి సహజ సద్గుణాలు నష్టంకావు అవి సులువుగా జీర్ణం అవుతాయి అందువల్లనే సుచిత్ర హార్లిక్స్‌ని తన కుటుంబ జీవితంలో భాగంగా చేసుకుంది

సుచిత్ర మోస్తరుగానే మీరుకూడా మీకుటుంబానికి ప్రతిరోజు హార్లిక్స్ ఇవ్వండి వారు ఆరోగ్యంగా, బలంగా పెరగడం మీకు కనబడుతుంది

"హార్లిక్స్ ప్రధానమయిన పుష్టి సాధనం. మీకుటుంబంలోనివారికి వ్యాధులు రాకుండా తట్టుకునే శక్తి పెరిగేందుకూ వారు ఆరోజుకారోజు ఆరోగ్యంగా, చురుగ్గా ఉండేందుకూ నేను హార్లిక్స్‌ను సిఫారుస చేస్తున్నాను"



హార్లిక్స్ మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్.

విద్యాలయాల్లో క్రమశిక్షణ లేకపోవటం; బాధ్యత లేని చదువులు; బాధ్యతలేని వయస్సు; పెంపకం! తల్లితండ్రుల లోపాలవల్లనే మీలాంటి కొంతమంది యిలా బజార్నపడి గొంతులు పగిలేలా అరుస్తున్నారు అయినదానికీ కానిదానికి... !''

ఆవేశంగా అంటున్న విజయ పార్వతమ్మ అక్కడే వున్నదన్న సంగతి గుర్తుకు వచ్చి ఛప్పున నాలిక కొరుక్కుని రిసీవర్‌ని క్రెడిల్ మీద వుంచి—

''మీరయినా చెప్పండి అత్తయ్యా! యిలా చేయమని చెప్పి రెచ్చకొట్టటం మంచిపద్ధతి కాదని! వాళ్ళేది చేసినా తిరిగి నేరం బాపమీదనే పడుతుంది తనతోపాటు అందరం నష్టపడతాం!''

అంటూ తన గదిలోకి వెళ్ళిపోయింది విజయ విజయ వెళ్ళినవైపుకే చూస్తూ మాన్పడి నిలబడి పోయింది పార్వతమ్మ

''బాధ్యతలేని పెంపకం!''

అన్న విజయ మాటలే చెవుల్లో మార్మోగి పోతున్నాయి ఎంత భావగర్భితంగా మాట్లాడింది? ఇంత సంస్కారం వదిన పెంపకంలో అలవడినది వివేకం గల నడవడిక! ఒక్క కూతురయినా ఎంత క్రమశిక్షణగా పెంచింది? బాధ్యతగా పెంచాలని తనూ అనుకుంది అతి గారాబంవల్ల పరిస్థితి యింత దారుణంగా చెయ్యి దాటిపోతుందని తనూ అనుకోలేదు కొడుకు పద్ధతి నచ్చకపోయినా? తల్లిగా అతనిమీద వున్న మమకారం పార్వతమ్మని మందలింప చేయనీయుటలేదు

''శ్రీనూ? నీ తొందర స్వభావాన్ని తగ్గించు కోవటం మంచిది బాబూ?'' యింకేమీ అనలేక చివరికామాట అన్నది

''మేనకోడలి మాటలే నీకు వేదవాక్కు లవుతున్నాయా అమ్మా! అవునులే! ముందు వచ్చిన చెవులకంటే వెనుక వచ్చిన కొమ్ములు వాడికదా?'' అని పెద్దగా నవ్వాడు శ్రీనివాస్!

''విజయ చెప్పినదాంట్లో తప్పేమున్నదిరా? బుద్ధిగా చదువుకోక యివన్నీ నీ కెందుకురా? కండక్టరునయితే అనగలుగుతున్నావుగాని, అన్ని రంగాలలోనూ పెద్దలదే పైచెయ్యిగాను, లేబర్‌కి జరుగుతున్న అన్యాయాలను అరికట్టలేరే? నెల రోజులనుంచీ గాయాలతో బాధపడుతున్నావు అది నీ తొందరపాటువల్ల కాదా??''

అంతవరకూ మెట్లమీద నిలబడి వింటున్న సుందరి పెద్దగా నవ్వుతూ తప్పట్లుకొడుతూ క్రిందకి దిగి వచ్చింది

''హియర్ హియర్! అత్తయ్యా! మీరు ఏ కాలేజీలోనూ చదవకపోయినా చాలా బాగా ఉపన్యాసం యిచ్చారు అందరూ మనకెందుకని చేతులు ముడుచుకుని కూర్చుంటే దమ్మిడీకి కొరగానివాళ్ళంతా పెత్తనం చెలాయించుతారు!'' అంది శ్రీనివాస్ వంక చూస్తూ

''కరెక్టుగా చెప్పావు వదినా! నీలాగా ప్రోత్సాహం అమ్మకూడా ఇచ్చివున్నట్లయితే మా ఉద్యమం ఇంతకంటే బాగా నడిపేవాళ్ళం!''

''అత్తయ్య యిలా అనటానికి కారణం

కుంటున్నారు మీ అమ్మగారు? అసలామె ఎవరు? ఏదో అనాథ అని నీడ యిస్తే రాను రాను నీతులు చెప్పతూ నెత్తిన యెక్కుతుందా? తనకంటే తెలివయినవాళ్ళు వున్నారని చెప్పండి!''

''అవునమ్మా! అవును! విజయ తలదాచు కునేందుకేగా మన యింటికి వచ్చింది? ఆమె నోరు మూయించుకుంటావా? లేక నన్ను మూయించమంటావా?'' అనడిగాడు శ్రీనివాస్.

''అత్తయ్య యెలాగూ ఆ పని చేయదుగాని నువ్వు చేసి పుణ్యంకట్టుకో శ్రీనూ?'' అంది సుందరి వెటకారంగా!

''సుందరీ! నీ మాటలు ఉపకారానికంటే అపకారానికే యెక్కువ ప్రోత్సహించుతున్నాయి ఇంకెప్పుడూ విజయను అంత తేలికగా మాట్లాడకు! నా మేనకోడలు! అనాథ ఏమీకాదు! తనకి మేనత్త వున్నది మామయ్య లున్నారు ఇద్దరు బావలు వున్నారు నేనున్నంత

ఇంటిలోనే వుండవలసిన వ్యక్తి!''

''ఓహో? అన్నీ నిర్ణయించే తీసుకు వచ్చారన్నమాట! ఇంకేం శ్రీనివాస్? నీకు ఇష్టం వున్నా లేకపోయినా విజయను చేసుకోవాల్సిందే? అలాగని మేనకోడలికి చెప్పే తీసుకువచ్చినట్టున్నారు మీ అమ్మ!''

''నేనా? విజయనా? పెళ్ళి చేసుకుని ఆ పొగరు బోతుతో కాపురం చెయ్యటమా? అది అసంభవం! అనాథను చేసుకునే ఖర్మ నాకేమిటి?''

పార్వతమ్మ మనసు అగ్నిలాగా మండసాగింది సుందరి దృష్టిలో విజయ ఈ యింటిలో వుండటానికి అనర్హురాలు! శ్రీనివాస్ ధోరణి అలా వున్నది తాను విజయకి మాట యిచ్చింది ఎలా ఈ సమస్యను పరిష్కరించాలి?

''హలో శ్రీనివాస్! ఫోన్ మధ్యలో

డిస్‌కనెక్టు అయిందేమిటి ? నీతో మాట్లాడ వలసిన అవసరంవుండి యిలా వచ్చాం !''

అంటూ లోపలికి ప్రవేశించారు అతని క్లాసుమేటు విశ్వం, మేరీ, నజినా పార్వతమ్మని చూస్తూనే ఆగిపోయారు అందరూను

మేరీని చూస్తూనే తెల్లబోయాడు శ్రీనివాస్ తల్లీ వదినా, విజయా వుండగానే నిర్భయంగా వచ్చేసింది

''ఆ అమ్మాయి ఎవరూ ?''

అనడిగితే తల్లికి తనేమని జవాబు చెప్పతాడు ?

తండ్రికి తెలిస్తే ఇంకేమయినా వున్నదా ?

''అదేమిట్రా ? అలా బెల్లంకొట్టిన రాయిలాగా నిలబడిపోయావు ?'' అడిగాడు విశ్వం

''అబ్బే ! అదేం లేదురా ! రండిరా ? మేడమీద నా గదిలోకి వెళ్లి మాట్లాడుకుందాం !''

అంటూ శ్రీనివాస్ ముందుకి దారితీస్తుంటే అడిగినప్పుడల్లా డబ్బు యిస్తుంటే ఫరవాలేదనుకుంది మేరీ ! కాని ఆ భవంతిని, అందమైన ఫర్నిచర్‌ని, ఖరీదుగల తివాసీలను చూసి ''పెట్టి'' ఫరవాలేదు ! తన శీలం అమ్ముకున్నా మంచి వాడినే పట్టానన్న సంతృప్తి కలిగింది మేరీ కళ్లు ఆనందంతో మెరిసిపోయాయి. [ఇంకా వుంది]

వారఫలం

— మహేష్

11-11-1977 శుక్రవారం మొదలు
17-11-1977 గురువారం వరకు

మేషం:— ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృషభం: — మీ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. ప్రయాణాల్లో శ్రమకు గురి కాగలరు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం:— ఇతరుల నిమిత్తం శ్రమ పొంద వలసి వస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. రావలసిన డబ్బు అందగలదు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి, దైవకార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ఎవరితోను వాద ప్రతివాదాలు తగవు ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరంకోసం వ్యయం జరుగుతుంది.

సింహం:— ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు సాటివారిలో గౌరవం బాగుంటుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో అంచనాలు తారుమారు కాగలవు. స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కన్య:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

తుల:— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు హడావుడిగాఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వృశ్చికం:— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు అందగలదు. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. విలాస వస్తువులు కొంటారు.

ధనుస్సు:— మీ తాలూకు వస్తువులు పోవచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.


మకరం:— సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కుంభం:— అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. రావలసిన డబ్బు అందగలదు. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు.


మీనం:— అనుకూలమైన వార్తలను వింటారు. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మీరు గృహిణిగా ఎంత శక్తి ఉత్సాహములుగలవారు?

(ఈ పట్టీకి ఎదురుగా గుర్తుపెట్టి చూచుకోండి)




ఉదయము గం॥ 7 లు మీరు లేస్తూనే అలసటగా ఉన్నారా? మీ పిల్లల్ని ప్రొద్దున్నే ఉండే ఉత్సాహములో నవ్వుతూ పలకరించలేక పోతున్నారా? మీ పరిస్థితిని పట్టీమీద గుర్తుపెట్టండి.




ఉదయము గం॥ 9లు మీ పిల్లల్ని స్కూలుకి పంపించేసి వేరే యింటి పనిని మొదలు? పెట్టేరు. చికాకుగా ఉందా? పని మధ్యలో విశ్రాంతి తీసుకోవలసి వస్తోందా?



ఉదయము గం॥ 11 లు ఇట్టలు ఉతకడము అటుంది. వంట తయారవుతోంది, ఇంకా రోజంతా ఉండవలసిన శక్తి తగ్గిపోయినట్లు అనిపిస్తోందా?



రాత్రి గం॥ 7 లు పిల్లలు గోల చేస్తున్నారు. మీ శ్రీవారు పనిచేసి యింటికి వచ్చేరు మీరు ఆదర్శ పత్నిగా తల్లిగా మీ పనులను నిర్వహిస్తున్నారా? ఎలా ఉన్నారో గుర్తు పెట్టండి.



ఈ క్రింది అంశములు మీరు ఎలా ఉన్నారో చూచుకొనుటకు, మీ పరిస్థితిని మెరుగు చేసుకొనుటకు తోడ్పడతాయి.


1. రోజులో ఎప్పుడైనా మీరు సగటు కంటె తక్కువగా ఉన్నారని గుర్తుచూస్తే మీరు విటమిను లోపముతో బాధపడుతున్నారనుటకు అవకాశములు ఉన్నాయి. అలసట, చికాకు, అశ్రద్ధ ఇవి అన్నీ విటమిను లోపముయొక్క చిహ్నములే. అశ్రద్ధ చేస్తే యింకా ఎక్కువ కావచ్చును.
2. ఈ చిహ్నములు కనిపిస్తున్న ప్రథమ దశలోనే విటమిన్లు మరియు ఖనిజ లవణములు సరియైన పరిమాణములలో ఉండేలా చూచుకొని బాగుచేసుకొనే అవకాశము ఉంది.
3 మీకు డాక్టర్లు ఏ విటమిన్లు మరియు ఖనిజ లవణములు సిఫార్సు చేస్తారో అవి విటమినెట్స్ ఫోర్టెలో ఉన్నాయి.
4. విటమినెట్స్ ఫోర్టెలో మీ దేహమునకు ప్రతి రోజు అవసరమైన 11 విటమిన్లు 5 ఖనిజ లవణములు ఉన్నాయి.
5. ఒక విటమినెట్స్ ఫోర్టెను ప్రతి రోజూ వేసుకోండి, మీరు రోజంతా శక్తి ఉత్సాహములతో ఉంటారు.

ROCHE

విటమినెట్స్ ఫోర్టె

ట్రేడ్ మార్కు

రోజంతా శక్తి ఉత్సాహములతో ఉండండి ఒక్క విటమినెట్స్ ఫోర్టె వేసుకోండి



P 2371A

జీవనపోరాటంలో...

(11వ పేజీ తరువాయి)

'కాలేజీలో చదివేవాడికి యీ కాటన్ బట్టలేం పనికొస్తాయి? నేనేం పల్లెటూర్లో తిరగట్లేదు – టెర్లిన్ బట్టలు కావాల'ని పేచీ పెట్టాడు. తప్పలేదు సాంబయ్యకి. మళ్ళీ వెళ్ళి, టెర్లిన్ బట్టలు తీసుకొచ్చారు.

మాకూ అలాంటివే కావాలని పేచీ పెట్టిన పిల్లల్ని భానే కల్పించుకు మందలించాడు,

"మీకెందుకురా యివి? యీ పూళ్ళో స్కూల్లో చదువుకోటానికి యివి చాలవా? మీరూ కాలేజీలో చేరితే అప్పుడు కుదురు గానిలే యిలాంటివి" అంటూ.

"నువ్వొకడివి చదువుతున్నావ్, చాలు

నాయనా! మళ్ళీ వాడుగూడా ఊళ్ళంబడి బయల్దేరితే నేను బాగుపడ్డట్టే!'' అన్నాడు సాంబయ్య, కడుపు మండి.

''అంటే, నేను మిమ్మల్ని దివాళా తీయించి, మేపుకు తింటున్నానా? చదివించటానికి అంత ఏడుపయితే, ఎవడు చదివించమన్నాడు? మానేసి, యిక్కడే పొలందగ్గర పడుంటాన్లే! ఎప్పుడన్నా నువ్వు పట్నం కుర్రాళ్ళని చూస్తేగా! ఎంత దర్జాగా వుంటారో తెలిసేది! అత్తయ్య వాళ్ళ రాజుని చూడు— ఎంత షోగ్గా వుంటాడో''

చిరబురలాడుతూ సవాలక్ష చదివాడు భాను!

''ఏమో నాయనా, చదువు వరకూ అయితే ఏదో ఓ చావు చచ్చి చెప్పిస్తున్నాం గానీ, ఆ షోకులూ అవీ చెయ్యాలంటే యిక్కడ నిధి లేదు. మీ అత్తయ్య పిల్లల్తో పోల్చుకుంటున్నావా? వాళ్ళకి తరతరాలంత ఆస్తి వుంది.''

''ఛీ...ఛీ... ఎప్పుడూ వెధవ ఏడుపులు! చదివించటంకూడా చాతకానివాళ్ళు కనటం దేనికి? పెంచటం దేనికి? పుట్టగానే నోట్లో ఓ వడ్లగింజ వడేస్తే పోదూ?'' అరుస్తూ బయటికి వెళ్ళిపోయాడు భాను.

ప్రాణ్ణుడి చూస్తుండి పోయింది మహాలక్ష్మమ్మ.

''ఎంత మాట అన్నాడు! బిడ్డల్ని కని, పెంచి, కలలుగనేది యిందుకా? యిలాటి మాటలు పడేందుకేనా?''

* * *

ముళ్ళమీదున్నట్టుగా మిగిలిన శలవులన్నీ గడిపేసి తిరిగి వచ్చి పడ్డాడు భాను. హాస్టల్లో అడుగుపెడుతూనే చాలా కాలం తర్వాత అడవిలోంచి మనుషుల్లోకి వచ్చి పడ్డట్టు ఫీలయ్యాడు!

రెండు రోజులు గడిచేక వచ్చిన శనివారం సాయంత్రం శంకర్రావుగారింటికి వెళ్ళాడు.

''ఇదేమిట్రా? ఊర్నించి సరాసరి ఇక్కడికే వస్తావనుకున్నాం. రెండు రోజులుగా రాకపోతే, యింకా వూరినుంచే రాలేదనుకున్నాం! సరాసరి హాస్టల్‌కే వెళ్ళిపోయావా?'' నిష్ఠూరంగా అంది కౌసల్య, ''ఇంటిదగ్గర అంతా కులాసా?'' అనడిగింది.

''ఆ— కులాసాయే!'' అన్నాడు భాను— అన్నిటికీ ఒకే జవాబుగా. ఆదివారం అక్కడే వుండి, సోమవారం తిరిగొచ్చేశాడు.

పరీక్షల పేపర్లు యివ్వటం మొదలెట్టారు. ఏ సబ్జక్టులోనూ పాస్‌మార్కులు రాలేదు భానుకి. కానీ— మర్నాడు తమ క్లాస్‌కి ప్రిన్సిపాల్ వచ్చినప్పుడు మాత్రం పిడుగు పడ్డట్టయిందతనికి.

పాస్ మార్క్స్ రానివాళ్ళందర్నీ ఆయన సంజాయిషీ అడిగారు. మందలించారు. భానుకి ఏ ఒక్క సబ్జక్టులోనూ ప్యాస్ మార్కు రాలేదని తెలిసి బాగా చివాట్లు పెట్టారు. ఆ విషయం ఆయన శంకర్రావుగారి క్కూడా చెప్పారు— ఫోన్లో.

సాయంత్రం కాలేజీ వదిలేవేళకి, రాజు కనిపించాడు. నాన్నగారు పిల్చుకురమ్మన్నారంటూ. పై ప్రాణాలు పైనే పోయినా, మొండి ధైర్యం తెచ్చుకు, వెళ్ళాడు.

అతి పొడవైన కాల్వ

ప్రపంచంలోనే అతి పొడవైన కాల్వ, సోవియట్ మధ్యాసియా రిపబ్లిక్ అయిన తుర్క్‌మెనియాను దాటి, కాస్పియన్ సముద్ర తీరానికి దగ్గరగా చేరుకుంటూ వుంది. ఆమూ దర్యా నది నుండి ప్రారంభమైన ఈ కాల్వ, దాని పరిసర బంజరు భూము లన్నింటిని సస్య— శ్యామలం చేస్తూ, ఇప్పటికే వెయ్యి కిలోమీటర్లకు పైగా ప్రయాణించింది. తీవ్రమైన నీటి కొరతతో మలమల మాడిపోతున్న విస్తృత ప్రాంతంలోని తోటలకు యీ కాల్వ జలదానం చేసింది. 1980 అంతానికి యిది మరో నూరు కిలోమీటర్ల పొడవు అవుతుంది. అప్పటికి, కాస్పియన్ తీర సమీపంలోని ఆర్టెక్ లోయకు యీ కాల్వ సమృద్ధిగా నీటిని సరఫరా చేస్తుంది.

శంకర్రావుగారు భానుని చూస్తూనే మండిపడ్డారు. ఆ అవమానాన్నంతా మవునంగా భరించాడు భాను. చివరికి, ఆయన నిలదీసేక, ''మొదటి టర్మ్. సబ్జక్ట్స్ అర్థం కాలేదు. ఇక్కడి వాతావరణానికి అలవాటుపడి, చదువు మొదలెట్టేసరికి కొంత టైం పట్టింది.

''చదువు మొదలెట్టినప్పట్నుంచీ లాబ్ రికార్డులూ, డ్రాయింగ్ ప్లేట్సూ— వీటికే టైమంతా సరిపోయింది. యింతలో పరీక్షలొచ్చేశాయి. అందుకే బాగా రాయలేకపోయాను'' అన్నాడు.

ఆ సమాధానం కొంతవరకూ సంతృప్తికరంగానే కనిపించింది కౌసల్యకి. ఆమె అతణ్ణి వెనకేసుకొచ్చి, భర్తకి సర్దిచెప్పింది.

గండం గడిచింది భానుకి.

11

మొదటి టర్మ్ పరీక్షల ప్రోగ్రెస్ రిపోర్టులు పంపటంలాటి హడావిడంతా పూర్తయేసరికే డిసెంబర్ వచ్చేసింది. మళ్ళీ సెకండ్ టర్మ్ పరీక్షలంటే ... అయినా సిలబస్ తక్కువైనా, కానున్న ఖర్చూ, శ్రమా ఎక్కువైనా అన్న ఉద్దేశంతో పరీక్షలు జరుపలేదు కాలేజీలో. భానుకి, అలాటి వాళ్ళకి గొప్ప రిలీఫ్ అనిపించింది.

సెకండ్‌టర్మ్ శలవలు గూడా తక్కువే యిచ్చి, జనవరి మొదటి వారంలోనే మళ్ళీ పాలిటెక్నిక్ తెరిచేశారు.

ఈసారి శలవలకి వెళ్ళివచ్చినప్పట్నుంచీ భాను మనసులో కొత్త ఆలోచనలు మెదులుతున్నాయి. ఆ ఆలోచనలకి మూలం, శలవల్లో మాటల మధ్య, మహాలక్ష్మమ్మ రాధ గురించి తెచ్చిన ప్రస్తావన!

ఓ రోజు మహాలక్ష్మమ్మ, చదువుకోనని కూతుర్ని కేకలేస్తూ తీసుకువచ్చింది ఆ ప్రస్తావన.

అంతకుముందు, అయిదారు నెలల్కితం ఎవరో బంధువుల పెళ్ళిలో నాలుగైదు రోజులపాటు రాధని దగ్గరగా గమనించటం వీలుపడిందామెకి. చిన్నప్పుడెప్పుడో చూసినా, గత నాలుగైదేళ్ళుగా ఎవరి అవసరాల్లో వాళ్ళుండటాన ఎప్పుడో ఓ ఉత్తరమ్ముక్క తప్పితే, రాకపోకలు పెద్దగా లేవు కౌసల్యకీ, సాంబయ్యగారికీ మధ్య! అందువల్ల రాధని పెద్దదయ్యాక చూడటం అదే మొదలు మహాలక్ష్మమ్మకి. రాధ చలాకీతనం, సాధారణంగా ఆ వయసు పిల్లలు పట్టించుకోని బాధ్యతల్ని గూడా తనంత తాను కల్పించుకు తీసుకోవటం ఆమెని ఆకర్షించేయి. రాధని తన కోడల్ని చేసుకుంటే బాగుండునని కూడా అనిపించింది. అక్కడున్న నాలుగు రోజులూ రాధని చేరిక చేసుకోవాలని కూడా ప్రయత్నం చేసింది.

భానుని శంకర్రావుగారి అండన చదువుకోవటానికి పంపదల్చుకున్నట్టు భర్త చెప్పి

ప్పుడు గూడా. ఆమె మనసులో రాధే మెదిలింది. 'ఇక్కడుంటే ఎటూ కాకుండా తిరుగుతున్నాడు. అక్కడే వుంటే, ఆయన అజమాయిషీలో బాగుపడతాడు సైగా తన దగ్గర పెరిగాడన్న అభిమానమూ ఆయన క్కలగవచ్చు! ఆయనే తనంతటతాను వాడిని

జీవనపోరాటలో...

పిల్లడిని చేసుకోవచ్చునేమో!' అనుకుంది, బయటకి ఎవరితోనూ అనకపోయినా.

పోయినసారి భాను శలవులకి వచ్చినా, తిన్నగా ప్రవరించిందేలేదు. మహాలక్ష్మమ్మ ఆ ప్రస్తావన తెచ్చే అవకాశమూ కలగలేదు అతడు వెళ్ళిపోయాక మాత్రం పదే పదే అనుకుంది, 'రాధ గురించి వాణ్ణి కదిలిస్తే కనుక్కుని వుంటే బాగుండేది' అని!

ఈసారి ఆ అవకాశం కలిగింది. రజనిని మందలిస్తూ. ఆ దగ్గరే కూర్చున్న భానుతో అంది; యధాలాపాన అన్నట్టుగా:

''మగాడికన్న ఆడపిల్లలు తల్లి బాధలూ బాధ్యతలూ ఎక్కువగా పట్టించుకుంటారని అంటారు నిన్ను చూస్తే అటు చదువు మీదా శ్రద్ధలేదు- యిటు యింటి పనుల్లోనూ శద్ధలేదు! ఇలాగైతే ఎలాగే- యింకా చిన్న పిల్లననే అనుకుంటున్నావా? నీ యీడు వచ్చిన పిల్ల చేతిలో వుంటే మరో యింటో ఎంత ఆసరా అయినా అవుతుంది నా మొహాన యిలా రాసుంది గానీ!

''ఏరా భానూ, మీ అత్తయ్య కూతురు గూడా యిలాగే కూర్చుంటుందా ఏ పనీ పట్టించుకోకుండా?''

అనుకోకుండా రాధ మాట రావటంతో తబ్బిబ్బయ్యాడు భాను తేరుకుని అన్నాడు-

''అందరాడపిల్లలాటిదీ కాదమ్మా రాధ. ముదినాపసానిలాగ అస్తమానూ అత్తయ్య పనులన్నీ తనే చేస్తూ తిరుగుతుంటుంది! అలాగని చదువుని నిరక్ష్యం చెయ్యదనుకో''

రాధంటే తనకే ప్రత్యేకమయిన అభిమానమూ లేనట్టు కనపడాలని నిర్లక్ష్యంగా అన్నాడు

''అదేమిట్రా అలాగంటావ్? పనులేమీ కల్పించుకోకుండా దీవిలాగా కూర్చోవాలా వయసొచ్చిన పిల్లలు? పనులు చూసిపెట్టే రాధ నీకు ముదినాపసానిలా కనపడిందా? అలాగన్నావంటే నీకు దాన్నే ముడిపెట్టేస్తాను, జాగ్రత్త!''

నవ్వుతూ అన్నట్టే అన్నా ఆ మాటలకి కొడుకు ముఖంలోని రియాక్షన్ గమనించుకు సంతృప్తి పడింది ఆమె.

''అదంతా మనిష్టమేం కాదులే'' అంటూ అక్కణుంచి లేచిపోయాడు భాను.

తల్లి దగ్గర సిగ్గుపడ్డా, అప్పట్నించీ అతడికి రాధ మీద మనస్సు మరింత పెరిగింది తల్లి ప్రోత్సాహం గూడా తనకి వుందని తెలియటం అతడికి ఆ శక్తి వూపిరయింది.

సెలవులనించి రాగానే జరిగిన మరో సంఘటన అతడికి మరింత ఉత్సాహం కలిగించింది.

ఊరినుంచి వస్తూనే యీసారి సరాసరి అత్తయ్యగారింటికి వెళ్ళాడు భాను. ఆ రాత్రి గదిలో కూర్చుని, ఏదో పత్రిక తిరగేస్తుండగా, పక్కగదిలోంచి మాటలు వినిపించాయి.

''ఎందుకు కాదంటున్నావో చెప్పమ్మా.' అంటున్నారు శంకరావుగారు.

''ప్రత్యేకమయిన కారణం ఏమీలేదుగానీ, నాకిప్పుడే పెళ్ళి చేసుకోవాలని లేదు నాన్నా!'' అంది రాధ.

చెవులు రిక్కించాడు భాను.

''అమ్మాయికి యిష్టం లేదంటున్నప్పుడు మనం బలవంత పెట్టటం ఎందుకండీ? రేపు ఆయన్తో చెప్పెయ్యండి, దానికిప్పుడప్పుడే పెళ్ళి చేసే ఉద్దేశ్యం లేదని!'' అంటోంది కౌసల్య.

''ఆయనకి చెప్పేస్తాననుకో! కానీ-'' అన్నారాయన అసహనంగా.

''పోనీండి, మరో ఏణ్ణర్థం ఆగితే దాని యింటరూ పూర్తవుతుందిగా! అప్పుడు ఆలోచిద్దాం!'' అంది కౌసల్య

''మంచి సంబంధం. అతగాడు మరో రెండు నెలల్లో ఫారిన్ వెళ్తున్నాడు. యిప్పుడే చేసేస్తే, అమ్మాయినీ పంపచ్చునని నా ఉద్దేశ్యం.

''సరే. దానికీ యిష్టం లేదు. నీకూ ఉత్సాహం లేదంటే, నాకు మాత్రం పట్టుదలేముంది?...''

రాజు వస్తున్న అలికిడి గమనించి, పుస్తకంలో తల దూర్చాడు భాను.

చేతులు పుస్తకం పట్టుకున్నా, కళ్ళు చదవటం మానేశాయి. శంకరావుగారు రాధకి బయటి సంబంధం చూస్తున్నారని తెలిసి అతనికి చాలా బాధ కలిగింది. కాన్నీ, రాధ ఆ సంబంధం కాదన్నదని తల్చుకుంటే అంతకి రెట్టింపు సంబరం అనిపించింది.

'ఎందుకు యీ సంబంధం రాధకాదంది? ప్రత్యేకమైన కారణం లేదన్నంత మాత్రాన లేకుండా పోతుందా? (ఇంకావుంది)

చేసిన పరీక్షల వలన తేలింది...







రుచికీ, విటమిన్లకూ, పుష్టికీ బిస్కట్ అంటేనే ఇది

బ్రిటానియా

గ్లూకోజ్-డి



బ్రిటానియా గ్లూకోజ్-డి బిస్కట్లతో పాటు మరో ప్రముఖ బ్రాండ్ గ్లూకోజ్ బిస్కట్లను పోల్చి చూసేందుకు చేసిన పరీక్షల వలన తేలిందేమిటంటే: విటమిన్లు మరియు మొత్తం మీద పుష్టినిచ్చే పదార్థాలు గ్లూకోజ్-డిలో ఎక్కువగా ఉన్నాయని. అంతేగాక రుచికోసం, తియ్యదనం కోసం, కరకరలాడే తనానికి దీనిని కావాలంటారని. శక్తినిచ్చే విషయంలో, గ్లూకోజ్ కన్న గ్లూకోజ్ డి 20% ఎక్కువ శక్తినిస్తుంది!

బ్రిటానియా గ్లూకోజ్-డి-తియ్యటి రుచితో కూడిన శక్తి।



అందుకే మరి ఏ ఇతర గ్లూకోజ్ బిస్కట్ కన్న బ్రిటానియా గ్లూకోజ్-డి అంటేనే ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారు.

బ్రిటానియా బ్రిటానియా బిస్కట్లు అత్యుత్తమమైనవి

లింటాస్-83C.GL-10-140TL

మాయాజాలం

మతికట్టు

'హస్త లాఘవం'

సరే పోయినవారం అవిధంగా రాజభవన్‌లో నా ప్రదర్శన ముగించుకుని, గవర్నర్ వద్దనుండి సెలవు తీసుకుని యింటికి బయలు దేరాను.

ఇంతలో నా ప్రదర్శన తిలకించిన ప్రభుత్వ ప్రతినిధులలో ఒకాయన నన్ను సమీపించి—

"ఎక్స్యూజ్‌మి, మిస్టర్ కామేష్, మీకు అభ్యంతరం లేకపోతే యిందాక మీరు ఖాళీ చేతుల్లో నుండి బియ్యం ఎట్లా సృష్టించ గలిగారో చెప్తారా ?

యిజ్ యిట్ హిప్నొటిజమ్ ?" అడిగాడు.

కాదు.

మంత్రాలు ఏవేనా వున్నాయా ?

లేవు.

యూ ఆర్ హేవింగ్ ఎనీ సూపర్ నేచురల్ పవర్స్ ?

నథింగ్.

దెన్ వాట్ యిజ్ యిట్ ?

యిట్ యీజ్ కె. పి.

అంటే ! ?

అంటే—అదే కామేష్ పద్ధతి-అదే నా హస్త లాఘవం.

హస్తలాఘవం గురించి చెప్తారా ?

చెప్తాను—


చేతితో చేసే ప్రతి ప్రక్రియని 'హస్త లాఘవము' అంటారు. ఇంద్రజాలికులు.

ఇందులో మేనిప్‌లేషన్ మరియు పామింగ్ అని రెండు విభాగాలున్నాయి.

చేతివేళ్ల నేర్పరితనాన్నిబట్టి చిన్న చిన్న వస్తువుల నుపయోగించి చేసే ప్రక్రియలను 'మేనిప్‌లేషన్' అంటారు.

అరచేతి నుపయోగించి చిన్నచిన్న వస్తువులను నైపుణ్యంతో పడిపోకుండా నొక్కి పట్టడాన్ని 'పామింగ్' అంటారు.

ఇంద్రజాల ప్రదర్శన సామాగ్రి, సరంజామాలతో చేసేకంటె, హస్తలాఘవంతో చేసే ప్రక్రియలే అత్యంత ఆశ్చర్యంగాను, వింతగానూ తోస్తాయి.



ఇంద్రజాలికుడు ప్రత్యేక ఘనత హస్త లాఘవ ప్రక్రియల ద్వారానే పొందుతాడు.

ఈ హస్తలాఘవ ప్రజ్ఞ సాధించడం వల్ల అప్పటికప్పుడు సామగ్రి ఏమీలేకుండా ఉన్నట్లుండి నేర్పుగా చేతుల నుపయోగించి రూపాయి కాసులను, చినచిన్న వస్తువులను బియ్యం, గోధుమలు వగైరా తిండిగింజలను సృష్టించడం, అదృశ్యం చేయడం వంటి ప్రక్రియలను ప్రదర్శించవచ్చు.

అట్లా చేయగలగడానికి ఆ విద్యాసాధనే ఆ పనిపై పూర్తిగా మనస్సును కేంద్రీకరించడమే కారణం.

హస్తలాఘవములో నాణెముల నుపయోగించి ప్రక్రియలు చేయుటకు ఒకే సైజులో వుండే నాణెములను ఎన్నుకొనడం మంచిది. అరిగిన, పాతబడిన నాణెములు జారి పడడానికి అవకాశాలున్నాయి.

ఈ హస్తలాఘవ విద్యను అభ్యసించడానికి అరచేయి, పెద దిగా, వెడల్పుగాను, వేళ్లు సన్నగా, పొడవుగా వున్నవారు త్వరితంగా నైపుణ్యాన్ని సాధించడానికి అవకాశం వుంది.

హస్తలాఘవంలో అనేకపద్ధతులున్నాయి ఎవరి పద్ధతి వారిది. నా పద్ధతి నేను అనుసరిస్తున్నాను.

నేను క్రితం సంచికలో వివరించిన సంచార్యాలలో, ఉపయోగించిన రెండు హస్త లాఘవ పద్ధతులలోనూ, సృష్టించ దలచుకున్న వస్తువులను వేదికపై రెండుమూడు చోట్ల అందుబాటులో వుండే ప్రదేశాలలో వుంచి సందర్భం వచ్చినప్పుడు ఖాళీ చేతులు చూపించి నా హస్త లాఘవ ప్రజ్ఞతో రెండవ కంటికి తెలియనంత వేగంగా వీలుగావున్న ప్రదేశం నుంచి అందుకుని క్షణంలో సృష్టించడం జరిగింది.

నిత్య జీవితంలో కొందరు చేసే ఘన కార్యాలు కూడా వింటూ వుంటాం—

ఉదాహరణకి ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాలలో తొందరగా పని చేయించుకోదల్చుకున్నవారు గానీ, అన్యాయమైన పని ఏదో చేయించుకోదల్చుకున్నవారు గానీ, అందరి మధ్యలోనూ, రెండవకంటి వారికి తెలియనీయకుండా, అదే-మీకు తెలిసినదే—యివ్వడం— ఆ వుద్యోగులు గుట్టుచప్పుడుగా పుచ్చుకొనడం మనం ఎరిగినదే.

అదీ హస్తలాఘవమే. అయితే అక్కడ అవినీతి పరుల మధ్య జరిగే తతంగం అది.

కానీ నాకూ, మీకు మధ్య జరిగే హస్త లాఘవ తతంగం, సహృదయంతో, వినోదార్థం జరిపేది.

— భావరాజు కామేష్.

హైదరాబాద్ నోట్ బుక్

డాక్టర్ గోపాలరెడ్డి కవితాగానం :

రెండునెలల క్రితం డాక్టర్ జి.వి. సుబ్రహ్మణ్యం ఇంట్లో జరిగిన విద్వద్గోష్ఠిలో తాజా మహల్ మొదలైన కవితాఖండికలతో ఆనందింప జేసిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అక్టోబర్ 15వ తేదీన సాహిత్యఅకాడెమీ కార్యాలయంలో తన ఉర్దూకవితానువాదాలు, కొన్ని స్వీయ ఖండికలు వినిపించారు. కవితా వస్తువు చాలవరకు స్త్రీ సౌందర్య ప్రేమవియోగాదులే. పుట్టిస్తే పుట్టేదీ ఆర్పేస్తే ఆరేదీకాదు వలపునిప్పు, ఆమెను ప్రేమించా ననే పెద్దపేరు వచ్చింది. ఆదేశాలు నాకు, ఆ మహాకవి వృద్ధాప్య కర్పూరంలో దాగిఉన్నది యువ్వన నీరాజనం, ముఖ్యవిషయం నీతో సంప్రదించడానికి జంకుతూ వచ్చాను, సంప్రతించేటప్పుడు నీపై నాకు ప్రేమ పుడితే, ఏం చేయాలో సలహా చెప్పు, సౌందర్యతృష్ణ మృగతృష్ణల వేట, వెంటాడిన కొద్దీ ముందుకే పోతుంది — వంటి కవితాసారం చిప్పిలే ఖండికలు సహృదయ శ్రోతలను తనియింపజేశాయి. దాదాపు రెండుగంటలపాటు జరిగిన ఈ కవితా గానగోష్ఠి చివర డాక్టర్ ఇరివెంటికృష్ణమూర్తి, డాక్టర్ గోపాలరెడ్డి అనువాదాలను ప్రశంసిస్తూ, అనువాదం మూలంలోని సౌందర్యంతోపాటు సంక్షిప్తతనూ స్వాయత్తం చేసుకొందని అన్నారు. ఉర్దూ ముషాయిరా సంప్రదాయాలను వివరించారు. శ్రీ దేవులపల్లి రామానుజరావు కృతజ్ఞత తెలుపుతూ, డాక్టర్ గోపాలరెడ్డి రచనలో ముందుకన్నా పరిణతి కానవస్తున్నదన్నారు.

బంజారాలకు గవర్నర్ సలహా :

బంజారాలు, సుగాలీ, లంబాడీ మున్నగు పెక్కు పేర్లతో దేశమంతా, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో శతాబ్దాలుగా వ్యాపించివున్నారు. ఇంతకాలం గడిచినా తమ ఆర్యత్వం రక్షించుకుంటున్న తెగ ఇది. అక్టోబర్ 13న జరిగిన బంజారాలసభలో గవర్నర్ శ్రీమతి శారదాముఖర్జీ ప్రసంగిస్తూ, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బంజారాలు పూర్తిగా వినియోగించుకోవాలన్నారు. బాజారాలు వయోజన విద్యను నేర్వాలని విద్యాశాఖామంత్రి శ్రీ మండలి కృష్ణారావు సూచించారు. బంజారాల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వెనుకబడిన తరగతుల సంక్షేమమంత్రి శ్రీ కె.లక్ష్మీ నారాయణ యాదవ్ వివరించారు. అఖిలభారత బంజారాల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ స్వామినాయక్ బంజారాల కష్టనిష్ఠూరాలు తెలియజేశారు. శ్రీ డి. రవీంద్ర నాయక్ గవర్నరుకు విజ్ఞప్తిపత్రం అందజేశారు.

వీణా వైదుష్యానికి ఆమని : ఈమని :

మిత్రులు, సుప్రసిద్ధ సంగీతవిమర్శకులు శ్రీ కపాలీశ్వరరావు అన్నట్లు, మహోపాధ్యాయ ఈమని శంకరశాస్త్రి ప్రఖ్యాత వైణికకుటుంబంలో




ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతంగా ఉంచుతుంది.

మీరు రోజంతా ఆరోగ్యంగా, చురుకుగా, ఉండేందుకు విటమిన్లు, ఖనిజాలు ఎంతో అవసరం. అవసరమైన విటమిన్లు, ఖనిజాలు లోపించడం వలన అలసట, ఆకలి మందం, నిస్సత్తువ, పాలిపోవుట, దురదలు, నీరసించిపోవుట లాంటివి సంభవించును. చర్మవ్యాధులు, కంటి జబ్బులు, కీళ్ళ జబ్బులు, దంత వ్యాధులు మరియు రక్తసంబంధమైన బాధలకు కూడా దారి తీయును.

మీకు ప్రతిరోజూ కావలసిన విటమిన్లు, ఖనిజాలు సమకూర్చేది ఎలా? దానికి ఒకటే మార్గం—విమ్‌గ్రాన్. ప్రతిరోజూ మీ కోసం. పెరిగే మీ బిడ్డకోసం. కుటుంబంలోని అందరి కోసం.



విమ్‌గ్రాన్®



వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్ళలు 11 విటమిన్లు + 8 ఖనిజ పదార్థములు

సారాభాయి* నమ్మకమైన మందుల సేవ

SARABHAI CHEMICALS

Shilpi SC 9/77 TEL.



హైదరాబాద్ నోట్ బుక్

జన్మించి, బాల్యాదిగా వీణా వాదనంలో నైపుణ్యం సంతరించుకొన్న అనుభవజ్ఞులు గనుక ఆయన వీణావాదనంలో సంప్రదాయ పరిపుష్టి, లయ పరిపాకం అనుక్షణం భాసిస్తుంటాయనడానికి మరొక నిదర్శనంగా అక్టోబర్ 15వ తేదీన రవీంద్ర భారతిలో కళాసాగరం యాజమాన్యాన జరిగిన వీణావాదనాన్ని ఉదాహరించవచ్చు. ఈ కచేరీలో శంకరశాస్త్రి చక్రవాకరాగంలో వాయించిన ఎటుల బ్రోతువో తెలియ ఏకాంతరామయ్య త్యాగరాజకృతి మకుటాయమానం. దేవామృత వర్షిణిలో ఎవరని నిర్ణయించెదిరా—శుద్ధ వసంతని రాగంలో జానకీరమణ కృతులను వాయించిన తీరు స్వరకల్పన, రాగవిస్తార వైశారద్యం అనుభవైక వేద్యాలు. శ్రీ ఎల్లా వెంకటేశ్వరరావు మృదంగం వీణను నీడవలె అనుసరించి కచ్చేరికి మరింత శోభ చేకూర్చారు.

రెండు పార్టీలు అవసరమని :

దేశంలో ప్రజాస్వామ్యం మనుగడకు రెండు పార్టీల వ్యవస్థ అవసరం. కనుక, కాంగ్రెస్, జనతా—రెండూ వర్ధిల్లాలి అని ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి అక్టోబర్ 14వ తేదీన స్వర్గీయ వెంకటరామారెడ్డి ప్రథమ వర్ధంతి సభలో వివరించారు. దేశంలో నేడు రాజకీయంగా అస్థిర పరిస్థితి ఏర్పడింది. కాని ఈ అస్థిరత భారత ప్రజాస్వామ్యానికి భంగకరం కారాదు. చిన్న రాష్ట్రాలు ఏర్పడాలన్నది నా సిద్ధాంతమైనా దానికంటే, దేశ సంక్షోభ పరిస్థితికి అగ్రప్రాధాన్యమివ్వాలి, అన్నారు డాక్టర్ రెడ్డి. అధ్యక్షత వహించిన మాజీ పార్లమెంటు సభ్యురాలు, ఉపమంత్రిణి శ్రీమతి సంగం లక్ష్మీబాయి శ్రీ వెంకటరామారెడ్డి గుణగణాలను ప్రశంసించారు. పలువురు ప్రసంగించారు. డాక్టర్ చెన్నారెడ్డి ఇటు కాంగ్రెస్‌వారూ, అటు జనతా వారూ లాగుతున్నారు. డాక్టర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించారు. స్థానిక జనతా నాయకులు ఆయనను జనతాలో చేరమంటున్నారు. ఆయన మాత్రం ఇంకా ఏమీ నిర్ణయించుకోలేదని చెబుతున్నారు.

ప్రేతాత్మల ప్రొఫెసర్ :

నిజాం కాలేజీలో భౌతికశాస్త్రాచార్యులుగా ఉండి 1954లో ఉద్యోగవిరమణ చేసి, ప్రేతాత్మలతో సంభాషించడంలో కృషిచేస్తున్న ప్రొఫెసర్ కామేశ్వరరావు సుభాష్‌చంద్రబోస్ విమాన ప్రమాదంలో మరణించారని, దీనదయాల్ ఉపాధ్యాయను రైలుపెట్టెలో నిద్రపోతుండగా హత్యచేశారని, తాష్కెంట్‌లో లాల్‌బహదూర్ శాస్త్రి మరణం కూడ సహజమైందికాదని అంటున్నారు. ఈయన వారి ప్రేతాత్మలతో సంభాషించారట. భారతదేశం ఆత్మరక్షణ కోసం అణ్వస్త్రాలు సిద్ధపరచుకోవచ్చునని నెహ్రూ ప్రేతాత్మ చెప్పిందట. కామేశ్వర

రావు వయస్సు 81 సంవత్సరాలు. సి.వి. రామన్ శిష్యుడు. 1923 లో కలకత్తా విశ్వ విద్యాలయంలో డి.ఎస్‌సి. పట్టా పుచ్చుకున్నారు. 6—13 వయసు బాలబాలికలపై ప్రేతాత్మలను ఆవేశింపచేసి ప్రసంగిస్తారు. తంత్రయోగ శాస్త్ర గ్రంథాలు చాలా వ్రాశారు. తంత్రశాస్త్రం విజ్ఞాన ఖని అని, దానిలో పరిశోధనలు జరపాలని ఆయన వాదం.

ఉపశ్రుతి:

"డెబ్బయిఏళ్ళ తర్వాత శృంగార కవిత్వంలో పడ్డారేమిటి?— అని ఒక రచయిత్రి ప్రశ్నించింది డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిని, ఆయన ఒరియా కవితానువాద గోష్ఠిలో. "ఏముంది? వయసు పెరిగిన కొద్దీ ప్రేమ వికసిస్తుంది కదా!— అన్నా రొక రచయిత.

— తిరుమల రామచంద్ర.

ధర్మపథం

శౌరి శ్యామల దేహుడేల అయ్యెను ?

శివుని దేహం శ్వేతవర్ణం కలది. ఒక్క నారాయణునికి తప్ప మరెవ్వరికీ నల్లని దేహం లేదు అయితే- దేవాది దేవుడైన శ్రీహరి నల్లవాడేల అయ్యెను?

ఈ సందేహం ఎందరికీ కలగవచ్చు దీనికి ఒక పురాణ గాథ ఉన్నది.

అంబరీషుడనే మహారాజు గొప్ప విష్ణు భక్తుడు. అతడు సర్వదా విష్ణువునే ధ్యానిస్తూ, సర్వమునకూ అతనినే నమ్ముకొని యుండెను అతనికి శ్రీమతి అనే పేరు గల పుత్రిక కలదు. ఆమె మిక్కిలి అందగత్తె. త్రిలోకములందును సంచరించే నారదుడు, పర్వతుడు అనే యిద్దరు మునులు ఆ రాజు గృహానికి వచ్చినప్పుడు ఆమెను చూడడం తటస్థించింది అమె సౌందర్యానికి ముగ్ధులై, తమలో ఒకరికి ఆమెనిచ్చి వివాహం చెయ్యాలని అంబరీషుణ్ణి అడిగారు అతడు క్షణకాలం ఆలోచించి "మునులారా! వివాహమనేది కన్య ఇష్టం పై ఆధారపడి వుంటుంది. అమె మీలో ఎవ్వరిని పెళ్లాడదలచితే, అతనికిచ్చివివాహం చెయ్యడంలో నాకు ఎట్టి అభ్యంతరమూ లేదు'' అని అన్నాడు.

అంబరీషుడు మునుల కోరికను తన పుత్రికకు తెలియజేశాడు. శ్రీమతికి మునిని వివాహమాడడం ఎంత మాత్రమూ ఇష్టములేదు. విష్ణువునె వివాహమాడాలని ఆమె సంకల్పం. అందువల్ల ఆమె శ్రీహరినే ధ్యానిస్తూ కూర్చున్నది. ఆయన ప్రత్యక్షమయి ఆమెకు అభయం ఇచ్చాడు.మునులను చూచి రమ్మన్నాడు. ఆమెకు ఒక ముని కోతి వలెను, మరొకడు కొండముచ్చు వలెను కనబడ్డారు. అందువల్ల ఆమె అవిషయాన్ని తండ్రికి చెప్పి "ఎలా వివాహమాడగలను'' అని ఎదురుప్రశ్న వేసింది. తండ్రి ఏమి అనలేకపోయాడు. తర్వాత శ్రీమతిని శ్రీహరి వైకుంఠానికి తీసుకుని పోయాడు.

అంబరీషుని గృహంలో శ్రీమతి ఎక్కడా కాన రాలేదు. అంబరీషుడు తమ్మ మోసగించాడని పర్వత, నారదుల కిద్దరికీ అతనిపైని ఎంతో కోపం వచ్చింది. "నీ పుత్రిక యందలి మోహం నిన్ను కళ్ళమూలంగుని చేగుగాక!'' అని వారు అంబరీషుణ్ణి శపించారు,

శ్రీహరి దీనిని తెలుసుకున్నాడు, అంబరీషునిపై అతనికి ఎంతో వాత్సల్యం అయినా మునిశాపం తప్పింపరానిది అందువల్ల ఆ శాపాన్ని అంబరీషునికి బదులుగా తానే అనుభవించడానికి నిశ్చయించాడు "నేను దశరథ పుత్రుడయిన శ్రీరాముడుగా జన్మించినప్పుడు నిన్ను అనుభవించి శ్యామల దేహుడనై ఉంటాను, అంతవరకూ నిరీక్షించి ఉండు'' అని శ్రీహరి ముని శాపాన్ని ఆదేశించాడు భగవదాజ్ఞవల ఆ శాపం అంతవరకూ నిరీక్షించి, రామావతారం ఎత్తినపుడు అది శ్రీహరిని ఆవేశించింది. అందువల్లనే శ్రీరాముడు శ్యామల వర్ణుడైనాడు తర్వాత కూడా శ్రీహరి శ్యామల వర్ణుడుగానే ప్రసిద్ధుడైనాడు. ఆ వర్ణం అతనికి అందాన్నే కలగజేసింది

ఇది లింగ పురాణాన్ని అనుసరించిన వృత్తాంతం

—బులుసు వేంకటరమణయ్య

ఫాలాక్షుని డైరీ

చిన్న చిన్న పాప !

అమెరికాకు చెందిన మిన్నిపోటా అనే నగరంలో ఒకావిడ అతి చిన్న పాపను కన్నదట. ఆ పసిగుడ్డును అరచేతిలో పడుకోబెట్టుకో వచ్చుట. ఆ పసిగుడ్డు పాలసపోటా కాయంత వున్నదటంతే! ఈ వింత పసి పాపను బ్రతికించాలని డాక్టర్లు ఉబలాట పడుతున్నారట.

ఆపద్బాంధవా ?

హైదరాబాదులోని ఓ కోర్టులో మేజిస్ట్రేటుగారో కేసు విచారిస్తుండగా ఓ ముప్ఫయ్యయిదేళ్లాయన ఆపద్బాంధవా, అనాథ రక్షకా, రక్షించు అని గావు కేకలు, చిందులు వేసుకుంటూ కోర్టులోకి వచ్చి అలంగంతిరిగాడట. మేజిస్ట్రేటుగారు కొయ్యబారి, తేరుకునే లోగా అతన్ని తరుముకొస్తున్నా ఓ సబిన్స్పెక్టరూ కోర్టు లోపలకు హడావుడిగా క్ర జాడించుకుంటూ వచ్చేశాడట. తేరుకున్న మేజిస్ట్రేటు గారసలు సంగతి ఏమిటని ఇది విచారిస్తే తనని తన భార్య ఎదురుగా తన్నడమే గాక, లుంగీ కూడా ఊడదీసి పారేశాడా పోలీసిన్స్పెక్టరనా పరుగునొచ్చి నాయన విన్నవించుకున్నాడట అండర్వేర్తో వినమ్రుడై నిలబడి.

పిసినారి ఆగ్రహం

రాజస్థాన్కు చెందిన శ్రీ గంగానగర్లో కీర్తిరామ్ అనే ఒక రైతు తన పొలం పని చూసుకుంటుండగా అతని స్నేహితుడొకతనొచ్చి వొబీడి వుంటే ఇలా పడై అన్నాడట. వుల్చాగా బీడి లివ్వదల్చుకోని కీర్తిరామ్ లేదు పొమ్మంటే ఆ స్నేహితునికోపం వచ్చి పిసినారిముండావాడా అని హేళన చేశాడట దాంతో కోపం వచ్చిన కీర్తిరామ్ చేతిలోని కొడవలితో తన స్నేహితుని తల నరికి పాలు పారేశాడట.

ఏది నేరం !?

లండన్లో ఓ సుందరి తన స్కూటరు మీద వస్తుంటే పోలీసు లామెను ఆపి తలకు హెల్మెట్ (శిరస్త్రాణ మన్నమాట!) లేని కారణాన్ని కేసు పెడుతూ ఆమె కేసి గుటుక లేసి చూస్తూ వుండి పోయారట ఆ సుందరి ఎంచక్కా నగ్నంగా వుందట అంత పచ్చి నగ్నంగా, పుట్టినపుడున్న ఫక్కీలో వున్నందుకు కాకుండా తలకు హెల్మెట్ లేదని కేసు నమోదు చేశారట.

* * *

తమిళనాడు పోలీసు ఇనస్పెక్టర్ జనరల్ మద్రాసులోని తన ఇంట్లో దొంగలుపడి, నీటి కొళాయిలు, నీటి మీటర్లు ఎత్తుకుపోయారని ఫిర్యాదు చేశారట.

గెడ్డం పొడవు !

ఆస్ట్రేలియాకు చెందిన, పులోస్ నగరంలోని ఓ మ్యూజియంలో ఓ తొమ్మిదడుగుల ఆరు అంగుళాలు పొడవున్న గడ్డం వుందట. స్పెయిర్ అనే ఓ మేయరు తనగడ్డం పెంచడంలో ప్రపంచ రికార్డు స్థాపించాడట. ఆయన బ్రతికున్న రోజుల్లో ఆయన గడ్డం నేల జీరాడుతూండేదట. ఆయన మరణానంతరమా అపురూపగడ్డాన్ని మ్యూజియంలో భద్రపరచారట

5 ఏళ్ళుగా జీతాల్లేని టీచర్లు !

ప్రొద్దుటూరు, కడప జిల్లాలోని స్కూళ్ళ టీచర్లకు [illegible] దట. జోరేమా కాదట. కాపోయినా ఓపిక వారికేది!

మూడు నాటికలు

రచన : శ్రీ పోతుకూచి సాంబశివరావు 80 పేజీలు గల ఈ పుస్తకంలో, ఒన్, టు, త్రీ, ఫోర్, 'ఏం ప్రేమలో ఏం గొడవలో !!' 'అంతరించే అంతరాలు' అన్న మూడు నాటికలు ఉన్నాయి. వెల రు. 3-50. ప్రతులకు : పోతుకూచి ఏజన్సీస్, 208, న్యూబోయిగూడ, సికింద్రాబాద్.

అవీ...ఇవీ...అన్నీ

ఆశాజ్యోతి

కథల సంపుటి. రచన: శ్రీ చంద్రదవోలి. 72 పేజీల ఈ పుస్తకంలో స్పర్ధ, నాకు నచ్చిన కథ, ఆశాజ్యోతి, కొత్తగడ్డ, అసలు రహస్యం, తామరాకూ – నీటిబొట్టూ, చుట్టరికం అన్న ఏడు కథలున్నాయి. వెల రు. 2-00. ప్రతులకు : అరుణా పబ్లిషింగ్‌హౌస్, రామమందిర్ ఎదురుగా, అరండల్‌పేట, విజయవాడ-2.

అతిథి

కథాసంపుటి. రచన : శ్రీమతి కావిలి పాటి విజయలక్ష్మి. స్పందన సాహితీ సమాఖ్య (రిజిస్టర్డ్) వారు తమ 18వ ప్రచురణగా వెలువరించిన ఈ 98 పేజీల పుస్తకంలో అతిథి, నమ్మకం, ఏటి, నాను ఎర్రోణ్ణా ?, శిక్ష, నిరీక్షణ, సమిధ, కరిగిన కల, తెగీ – తెగని బంధం అన్న ఎనిమిది కథలున్నాయి. వెల నాలుగు రూపాయలు. ప్రతులకు : స్పందన సాహితీ సమాఖ్య (రిజిస్టర్డ్) 23/182ఇ, న్యూ మునిసిపల్ క్వార్టర్స్, వేణుగోపాలపురం, మచిలీపట్నం-521001.

ఉత్తరాలు

(7వ పేజీ తరువాయి)

బొంబాయిలో

ఎడారిలో బాటసారికి నీరు దొరికితే ఎలా వుంటుందో అలా మాకు బొంబాయిలో పత్రిక దొరుకుతుంది. సమయానికి వెళ్తే అందునా రెండు రోజులు ఆలశ్యం అయితే పత్రిక అనే అక్షరాలుకూడా కనబడటంలేదు. చాలా అన్యాయంగా వుంది. నూలాంటి వారిక్కి తెలుగు వీక్లీ అంటే ప్రాణం లేచి వస్తుంది.

అందులో పత్రిక వీక్లీలో స్పెషల్‌గా ప్రచురించుతూ వున్న తాజాకాలం మరియు జి.వి.జి. పేజీ, నన్ను చాలా బాగా ఆకర్షించుతూ వున్నవి. సీరియల్స్ చాలా బాగా నడుస్తూ వున్నవి సినిమా పత్రికకు పెద్ద స్తైలు రాం లాగా వుంది.

బి. శ్రీరాం (బొంబాయి)

కుంభకోణం

14.10.77 జయప్రద ముఖచిత్రముతో వెలువడిన సంచిక చూడ ముచ్చటగా నుండి మమ్మాకట్టుకుంది. ఈ సంచిక క్రొత్త పెళ్లి కూతురులా క్రొత్త అందాలు ప్రోగు చేసుకుంటూ మమ్ములను అలరిస్తుంది. శాంతితీరం సీరియల్ చాలా బాగుంది. ఈ సంచికలో కాంగ్రెసు నిధుల కైంకర్యపు కుంభకోణం ప్రచురించి తెలియని విషయాలు తెలిపినందులకు రచయితకు మా ధన్యవాదాలు.

ఎ. అనంతరాములు, [హన్మకొండ.]

సీరియల్

మన వారపత్రికలో ప్రచురించు శీర్షికలన్నియు దాదాపు అన్ని తరగతుల పాటకులను ఆకర్షించు చున్నదనుటలో అతిశయోక్తి లేదు. తాజాకాలమ్ భలే మజాగా నిర్వహిస్తున్నందులకు అభినందనీయులు. కథలు, సీరియల్‌లు ఆనందదాయకంగానున్నవి. సినిమా శీర్షిక చాలా బాగుంటున్నది. శ్రీనివాస్‌గారి అతి పొగడ్తలు సంతృప్తికరం ప్రశ్నావళిలో క్రొత్తదనం లేదు. అయితే మన పత్రిక విలువలు నానాటికి ఎదుగుతున్నందులకు సంతోషిస్తూ ఇదే తీరుగా దేదీప్యమానంగా విరాజిల్లాలని ఆశిస్తూ పత్రికకై వారం వారం ఎదురు చూస్తుంటాము.

రామచంద్రయ్య, గాయత్రీదేవి. రమేష్ (దే. కొత్తనూరు)


అభిమానులు


మహాలక్ష్మిలా, బేబీలా, అమాయకురాలిలా, సహజసుందరిలా, నవనవలాడే చూడ ముచ్చట అందాల రంగుల జయప్రద ముఖ చిత్రంతో వెలువడిన 14—10—77 పత్రిక వేపోళ్ళ ఆకర్షించింది.

తిరుపతి నుండి కదిరి [వయా మదనపల్లి] ప్రయాణంలో ఈ పత్రిక ఎక్కడా దొరకలేదంటే నమ్మండి. [అభిమానులు కొందరు రెండేసి పత్రికలు కొనేశారు] ఫస్ట్ ఇంప్రెషన్ ఈస్ బెస్ట్ ఇంప్రెషన్ అన్నట్టు ముచ్చటగా జయప్రద ముఖంతో ఆకర్షించిన పత్రిక, లోపలి కథలు, సీరియల్స్, సినిమాబొమ్మలు, మరియు రామలక్ష్మి గారి (ఫింక్ యాన్సర్స్ మొ.వి మరి ఎంతగానో ఆకర్షించింది. ఇట్టి రమణీయమైన బొమ్మలతోనూ, ఆకర్షణీయమైన కథలు మొ. వాటితోనూ మా[మీ] సచిత్రవారపత్రిక వెలువరించి చదువరులకు మరింత ఉత్సాహం సంతోషం కలిగిస్తారని ఆశిస్తూ అభినందనలతో

పి. నాగేశం [కదిరి]

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna


సి.ఎస్.సి. సమర్పించే
సాటిలేని నాలుగు పాదరక్షలు
అనోఖా
రూ. 21.95*
అప్సా
రూ. 14.10*
రాజన్
రూ. 15.95*
లా-జవాబ్
రూ. 19.95*
*స్థానిక పన్నులు అదనం
మీకు దగ్గరలో గల సి.ఎస్.సి.
షాపును సందర్శించండి
C.S.C. FOOTWEAR
కరోనా సాహు కం. లి.
221, దాదాభాయ్ నౌరోజీ రోడ్, బొంబాయి 400 001



SIMOES/RTI/E/77